విశాలాంధ్ర
కృష్ణా, ఎన్టీఆర్ గుంటూరు, పల్నాడు
గురువారం 30 అక్టోబరు 2025 8 పేజీలు

'మొంథా'తో అతలాకుతలం

- ఈదురుగాళ్లకు భీతిల్లిన తీర ప్రాంతవాసులు
- రైతాంగం నడ్డి విరిచిన తుఫాన్
- యుద్ధ ప్రాతిపదికన నష్ట నివారణ చర్యలు
- పగలు, రాత్రి కష్టపడ్డ అధికారి యంత్రాంగం

విశాలాంధ్ర-కృత్తివెన్ను : మొంథూ తుఫాన్ ప్రభావంతో జిల్లా అతలాకుతలమైంది. మంగళవారం రాత్రి వీచిన ప్రచండమైన ఈదురుగాళ్లకు తీర ప్రాంత ప్రజలు భీతిల్లిపోయారు. కాకినాడ, అమలాపురం సమీపంలో తీరం తాగుతుందనుకున్న తుఫాను తన దిశను కొద్దిగా మార్చుకుని నరసాపురం, మచిలీపట్నం మధ్యలో తీరాన్ని తాకింది. దీంతో కృష్ణాజిల్లా తీరప్రాంతపై తుఫాను ప్రభావం అధికంగా పడింది. జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆధ్వర్యంలో తుఫాన్ ప్రభావం పై పూర్తిస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించారు. అధికార యంత్రాంగం ముందస్తు ప్రణాళికతో వ్యవహరించడంతో ప్రాణ నష్టం జరగకుండా చూడగలిగారు. అక్కడక్కడ ప్రమాదాల్లో ఒకరిద్దరు మరణించినప్పటికీ నష్ట తీవ్రతను తగ్గించగలిగారు. జిల్లా వ్యాప్తంగా 208లో పునరావాస కేంద్రాలలో 16,500 మందికి ఆశ్రయం కల్పించారు. ఈదురుగాలు, భారీ వర్షంతో పాటు సముద్రం పోటు ఎగదన్నడంతో తీర ప్రాంత గ్రామాలలో రోడ్లన్నీ మునిగిపోయాయి. దీంతో ప్రధాన కూడళ్ల నుండి గ్రామాలకు రాకపోకలు స్తంభించాయి. రవాణా మార్గాలు మూసుకుపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ముఖ్యంగా కృత్తివెన్ను తీర ప్రాంతంలో రోడ్లన్నీ జలమయమై రాకపోకలు స్తంభిచాయి. రోడ్లపై అడ్డంగా పడిన చెట్లను అధికారం యంత్రాంగం యుద్ధ ప్రాతిపదికన తొలగించే ప్రయత్నాలు చేస్తున్నారు. మరోవైపు గత రెండు రోజులుగా విద్యుత్ సరఫరా లేకపోవడంతో గ్రామాలన్నీ అంధకారంలో చిక్కుకున్నాయి. బుధవారం మధ్యాహ్నానికి పడిపోయిన విద్యుత్ స్తంభాలకు మరమ్మతు నిర్వహించి ప్రధాన ప్రాంతాలలో విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు. రెవెన్యూ, పోలీస్, మెడికల్ యంత్రాంగం రాత్రి మిగతా 2 లో ...

మొంథా తుపాన్ బాధితులను తక్షణమే ఆదుకోవాలి

సీఎం చంద్రబాబుకు దోనేపూడి శంకర్ లేఖ

విశాలాంధ్ర-విజయవాడ: మొంథా తుపాన్ ప్రభావంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని తక్షణమే వారిని ఆదుకోవాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ బుధవారం ప్రభుత్వానికి లేఖ రాశారు. రాష్ట్ర వ్యాప్తంగా 403 మండలాల్లో ఈ తుఫాన్ ప్రభావం ఉందని, త్వరితగతిన నష్ట అంచనాలను వేసి రైతాంగానికి పరిహారం అందించాలని కోరారు. ఎంతో కష్టపడి పండించిన పంట ముఖ్యంగా వరి, పత్తి, పసుపు తదితర ఉద్యానవన పంటలు చేతికి వచ్చే సమయంలో తీవ్రంగా దెబ్బతినడంతో రైతు కన్నీటీ రోదన వర్ణించలేమని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా జిల్లాలో తిరువూరు, మైలవరం, నందిగామ, జగ్గయ్యపేట ప్రాంతాల్లో పంట నష్ట ప్రభావం తీవ్రంగా ఉందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి వరి పంటకు రూ.30 వేలు, పత్తి పంట, ఉద్యానవన పంటలకు రూ.50వేలు నష్టం తక్షణమే అందించాలని ముఖ్యమంత్రి, వ్యవసాయశాఖ మంత్రిని కోరారు.

రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

-మొంథాతో పంటలకు భారీ నష్టం
-పరిశీలించిన సీపీఐ, రైతు సంఘం నాయకులు
-సీపీఐ రాష్ట్ర నాయకులు జంగాల అజయ్‌కుమార్ డిమాండ్

విశాలాంధ్ర-మంగళగిరి/దుగ్గిరాల : మంగళగిరి నియోజకవర్గ పరిధిలోని పెదవడ్లపూడి, నూతక్కి, చిరావూరు, దుగ్గిరాల, మంచికలపూడి గ్రామాల్లో తుఫాన్ ప్రభావంతో పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఈ పరిస్థితిని పరిశీలించేందుకు సీపీఐ రాష్ట్ర నాయకులు జంగాల అజయ్ కుమార్, గుంటూరు జిల్లా కార్యదర్శి కోట మాల్యాద్రి, సహాయ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కొల్లి రంగారెడ్డి, నియోజకవర్గ కార్యదర్శి యార్లగడ్డ వెంకటేశ్వరరావు పర్యటించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ తుఫాన్ ప్రభావంతో క్యాలీఫ్లవర్, అరటి, కూరగాయలు, మినుము పంటలు పూర్తిగా ధ్వంసమయ్యాయని తెలిపారు. ఒక్క ఎకరానికి రూ. 1.25 లక్షల వరకు నష్టం జరిగిందని, ప్రభుత్వం తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. జంగాల అజయ్‌కుమార్ మాట్లాడుతూ రైతుల పరిస్థితి దయనీయమైందని, మిగతా 2 లో ...

రైతాంగాన్ని కూలీలను తక్షణమే ఆదుకోవాలి

సీహెచ్ కోటేశ్వరరావు

విశాలాంధ్ర-విజయవాడ: మూడు రోజులుగా కకావికాలం చేసిన మొంథా తుఫాన్‌తో తీవ్రంగా నష్టపోయిన రైతాంగాన్ని, కూలీలను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సీహెచ్ కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. తుఫాన్ బీభత్సవం సృష్టించిన మిగతా 2 లో ...

ప్రత్తిపాడులో తుఫాన్ బీభత్సం

విశాలాంధ్ర-ప్రత్తిపాడు : తుఫాన్ తాకిడికి ప్రత్తిపాడులో పంట పొలాలు పూర్తిగా మునిగిపోయాయి. రవాణా వ్యవస్థ పూర్తిగా స్తంభించింది. గొట్టిపాడు రోడ్‌లో కాలేజీ దగ్గర ఉన్న లో లెవెల్ బ్రిడ్జిలపైకి నీరు ప్రవహించడంతో పర్చూరు రోడ్డు గొట్టిపాటి రోడ్డుపై రవాణా వ్యవస్థ స్తంభించింది. పెదనందిపాడు మండలం అబ్బినేనిగుంటపాలెం వద్ద పొలాల్లో ఉన్న నీరు రోడ్డుపైకి ప్రవహించడంతో వాహనదారులు ఇబ్బందిపడ్డారు. వంగిపురం పంట పొలాలు సముద్రాన్ని తలపించాయి. మిర్చి పంట పూర్తిగా నీట మునిగిపోయింది. జిల్లా కలెక్టర్ లో లెవెల్ బ్రిడ్జిలు, పంట పొలాలను బుధవారం పరిశీలించారు.

ఏపీ మద్యం కేసులో ఏడుగురికి బెయిల్ నిరాకరణ -2లో..

తుపాను బాధితులకు కోట మల్యాద్రి పరామర్శ

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: మొంథా తుఫాన్ కారణంగా పునరావాస కేంద్రంలో ఉన్న బాధితులను సిపిఐ జిల్లా కార్యదర్శి కోటా మాల్యాద్రి పరామర్శించి ధైర్యం చెప్పారు. బుధవారం స్థానిక 50వ డివిజన్ వసంత రాయపురం లూర్ద్స్ హైస్కూల్‌లో తాత్కాలికంగా నిలుపబడిన బాధితులను సందర్శించి వారి ఇబ్బందులను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాల్యాద్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్వాసితులకు ప్రకటించిన వెయ్యి రూపాయల సాయం ఏ మాత్రం సరిపోదని, కనీసం రూ. 5వేలు ఆర్థిక సహాయం వెంటనే ఇవ్వాలని, అలాగే నిత్యావసర సరుకులు, ఔషధాలు తక్షణమే పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. తుఫాన్ కారణంగా ఇళ్లను కోల్పోయిన ప్రజలకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో అండగా నిలవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర సహాయ కార్యదర్శి రావుల అంజిబాబు, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బండారపు యశ్వంత్ శశి, నగర అధ్యక్షుడు బన్నీ తదితరులు పాల్గొన్నారు.

(మొదటి పేజీ తరువాయి)

'మొంథా'తో అతలాకుతలం

పగలు తీర ప్రాంతంలోని ఉండి సహాయ చర్యలు చేపట్టారు. జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ లు అధికార యంత్రాంగంతో కలిసి బుధవారం ఉదయం అవనిగడ్డ ,కోడూరు పరిసరాలలో పర్యటించి తుఫాన్ కు దెబ్బతిన్న ప్రాంతాలను పరిశీలించారు. నష్టపోయిన పంటలను వ్యవసాయ అధికారులతో అంచనాలు వేయించి నష్టపరిహారం ఇప్పిస్తామని రైతులకు కలెక్టర్ హామీ ఇచ్చారు.

రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

సీఎం చంద్రబాబు నాయుడు తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కొల్లి రంగారెడ్డి మాట్లాడుతూ క్రాప్ ఇన్సూరెన్స్ అమలు ఉంటే రైతులు రక్షితులయ్యేవారని తెలిపారు. కోట మాల్యాద్రి మాట్లాడుతూ చిరావూరు మట్టిరోడ్డు పనులు నిలిచిన విషయంపై విమర్శించారు. చిన్ని తిరుపతయ్య మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా పంటలు నీటమునిగాయని, పశువులకు మేత అందడం లేదని తెలిపారు. యార్లగడ్డ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వర్షాల ధాటికి దిగుబడి 25 శాతానికి కూడా చేరలేదని, వాస్తవ స్థితిని పరిగణనలోకి తీసుకొని నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. పంట పొలాలు సందర్శించిన వారిలో రైతు సంఘం అధ్యక్షులు మునుసూరి సుహాస్, సీపీఐ మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు, దుగ్గిరాల మండల కార్యదర్శి సయ్యద్ కరీముల్లా, వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ కార్యదర్శి యార్లగడ్డ శివయ్య, నూతక్కి శాఖ కార్యదర్శి షేక్ మదీనా బాబు, మంచికలపూడి శాఖ కార్యదర్శి యేమినేని బసవ పున్నయ్య తదితరులు ఉన్నారు.

దుగ్గిరాల మండలంలో జంగాల పర్యటన

మొంథా తుపానుతో దెబ్బతిన్న పంటలకు తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్‌కుమార్ అన్నారు. దెబ్బతిన్న పంట పొలాలను సీపీఐ, రైతు సంఘం నేతృత్వంలో బృందం దుగ్గిరాల మంచి కల పూడిలో బుధవారం పర్యటించింది. ఈ సందర్భంగా జంగాల అజయ్‌కుమార్ మాట్లాడుతూ వర్షాలు, తుఫాన్‌కు దుగ్గిరాల మండలం మంచికలపూడి రైతులు తీవ్ర నష్టాల్లో మంచికలపూడి గ్రామ పరిధిలో వర్షాలు, తుఫాన్ ప్రభావంతో వరిసాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. మంగళగిరి నియోజకవర్గంలో మంత్రి నారా లోకేష్ పలు సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నారని రైతులు గుర్తు చేస్తూ, ఈసారి పంట నష్టపోయిన రైతులను తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. సీపీఐ జిల్లా కార్యదర్శి కోట మాల్యాద్రి, సహాయ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, నియోజకవర్గ రైతు సంఘం కార్యదర్శి యార్లగడ్డ వెంకటేశ్వరరావు, మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు, దుగ్గిరాల మండల కార్యదర్శి సయ్యద్ కరీముల్లా, వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ కార్యదర్శి యార్లగడ్డ శివయ్య, మంచికలపూడి శాఖ కార్యదర్శి యేమి లేని బసవపు పున్నయ్య షేక్ మదీనా బాబు తదితరులు పాల్గొన్నారు.

రైతాంగాన్ని కూలీలను తక్షణమే ఆదుకోవాలి

మైలవరం నియోజకవర్గంలోని పలు మండలాల్లో సీహెచ్ కోటేశ్వరరావుతో పాటు పార్టీ నియోజకవర్గ కార్యదర్శి బుడ్డి రమేష్, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు సీహెచ్ దుర్గా కోటేశ్వరరావు విస్తృతంగా బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా నీట మునిగిన పంటలను పరిశీలించిన అనంతరం విలేకరులుగా వివరాలను వెల్లడించారు. వరి, మొక్కజొన్న, పత్తి, మిర్చి, మినుము, పెసర, అరటి, బొప్పాయి, మునగ సహా అన్ని పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని కోటేశ్వరరావు తెలిపారు. దీంతో ఇటు రైతులు, గ్రామీణ ప్రాంత కూలీలకు తీవ్రంగా నష్టం జరిగిందన్నారు. పలువురు రైతులు గోడు వింటుంటే హృదయ విదారకంగా ఉందని ఈ వ్యవసాయ సీజన్ తుడిచిపెట్టుకుపోవడంతో కూలి పనులపై ఆధారపడి జీవించే కూలీల పరిస్థితి ఏంటని గొల్లుమంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పర్యటనలో స్థానిక సీపీఐ, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సగ్గుర్తి కోటేశ్వరరావు, జె బాలమ్మ, కే మాధవాచారి, ఏడుకొండలు, రవీంద్ర, చంద్రరావు తదితరులు ఉన్నారు.

కొండ ప్రాంతవాసులు అప్రమత్తం : అప్పురబోతు రాము

విశాలాంధ్ర-విజయవాడ: గత అనుభవాలు దృష్ట్యా నగరంలోని 6వ డివిజన్ కొంత ప్రాంతవాసులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సీపీఐ నగర కార్యదర్శి వర్గ సభ్యులు అప్పురబోతు రాము సూచనలు చేశారు. మొంథా తుఫాను కారణంగా డివిజన్‌లోని పలు కొండ ప్రాంతాల్లో బుధవారం ఆయన పర్యటించి నివాసితులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేశారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ మొంథా తుపాను కారణముగా ప్రజలు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, ముఖ్యంగా కొండ ప్రాంతాల వాసులు గతంలో ఎదురైనా చేదుఅనుభవాల దృష్ట్యా ఎప్పుడు ఏ కొండచరియలు విరిగి ప్రజల మీద పడతాయో తెలియని పరిస్థితి నెలకొందన్నారు. ఇటువంటి తరుణంలో ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం జరుగుతుందో అని భయం గుప్పెట్లో నిద్రలేని రాత్రుళ్లు, గడుతుపుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి పడాల కనకరావు, డివిజన్ నాయకులు పాపి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

తుడిచిపెట్టేసిన 'మొంథా'

-ఈదురు గాలులు, వర్షాలుతో నెలకొరిగిన చెట్లు, విద్యుత్ స్తంభాలు...
-సహాయక చర్యల్లో నిమగ్నమైన అధికార యంత్రాంగం...

విశాలాంధ్ర-విజయవాడ: మూడు రోజులుగా తీవ్ర ఆందోళన కలిగిస్తున్న మొంథా తుఫాన్ ప్రభావంతో అపార నష్టం వాటిల్లింది. గత మూడు రోజులు ఈదురు గాలులతో కూడిన వర్షాలు పడటంతో పంట పొలాలు, లోతట్టు ప్రాంతాలు, రహదారులు నీటమునిగాయి. పలు చోట్ల చెట్లు, విద్యుత్ స్తంభాలు నెలకూలడంతో ప్రజలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. తుఫాన్‌తో ఏర్పడిన పరిస్థితులను చక్కదిద్దేందుకు పలు యంత్రాలను ఉపయోగించి రోడ్లపై పడిఉన్న చెట్లను, నీటిని తొలగించడం, వివిధ ప్రాంతాల్లో పడిపోయిన విద్యుత్ స్తంభాలను పునరుద్ధించేందుకు అధికారులు, సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. నగరంలోని 50వ డివిజన్ వర్ష ప్రభావంతో కొండ ప్రాంతంలో నివసిస్తున్న ఇల్లు దెబ్బతిన్నాయి. పంట నష్టాన్ని ఆధునిక టెక్నాలజీ డ్రోన్లను వినియోగించి వేగవంతంగా అంచనా వేయడానికి చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ లక్ష్మీశ తెలియజేశారు. దీంతో నష్టపోయిన రైతులకు తగిన సహాయం అందించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు ప్రకటించారు.పంట నష్టంపై నష్టపోయిన హెక్టార్ల సంఖ్య, పరిహారం వివరాలు పూర్తి వివరాలు వెల్లడించేందుకు అధికారులను సమయత్తం చేసినట్లు తెలిపారు. తుది అంచనాలు రూపొందించిన తరువాతర నష్ట అంచనా పరిహారం రూపొందించిన వివరాలను త్వరలో వెల్లడిస్తామని ప్రకటించారు.

'మొంథా'ను సమర్ధవంతంగా ఎదుర్కొన్నాం : కలెక్టర్

విశాలాంధ్ర నందిగామ:- మొంతా తుఫాన్ ప్రభావంపై అధికారులు ముందుగా అప్రమత్తంగా ఉండి ఎటువంటి ప్రమాదాలు, ఆస్తి నష్టం ప్రాణ నష్టం జరగకుండా చూడగలిగా మని జిల్లా కలెక్టర్ లక్ష్మీశ అన్నారు బుధవారం నందిగామ సబ్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలలో స్థానిక ఆర్డీఓ,ఏసి పి వివిధ శాఖల అధికారులతో కలిసి ఆయన పలు ప్రాంతాలను పరిశీలించారు కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ హెచ్చరికలతో అధికారులందరూ అప్రమత్తంగా ఉండి ఉన్నతాధికారుల సూచనలు మేరకు ఎటువంటి ప్రమాదాలు జరగకుండా మొంత తుఫాను ప్రభావాన్ని అరికట్టగలిగామని అన్నారు నందిగామ ప్రాంతంలో అధిక వర్షాల వలన రోడ్లపైకి నీరు రావడం పలు ప్రాంతాలలో రహదారులు తాత్కాలికంగా నిలిపివేయడం జరిగిందని పేర్కొన్నారు కొన్ని ముంపు ప్రాంతాలను ముందుగా గుర్తించి 1400 మందిని పునరావస కేంద్రాలకు తరలించారని, వారికి ప్రభుత్వం నుండి అన్ని సౌకర్యాలు అందించడం జరిగినట్లు తెలిపారు. చందాపురం వాగు రాకపోకల ఆగిన జరిగిన సందర్భంలో ఆ ప్రాంతాన్ని సందర్శించారు. విద్యుత్ అధికారులు అప్రమత్తంగా ఉండి ప్రజలకు ఎక్కడ ఎటువంటి అసౌకర్యం కలపకుండా చూసుకోగలిగారని అన్నారు కొన్ని కొన్ని ప్రాంతాలలో చిన్నచిన్న మరమ్మత్తులు ఉన్న త్వరితగతిన పూర్తి చేయడానికి ఆదేశాలు ఇచ్చామని పేర్కొన్నారు పంట నష్టం పై సంబంధిత అధికారులను త్వరితగతిన రిపోర్టులు తయారు చేయవలసిందిగా ఆదేశించినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఏపీ మద్యం కేసులో ఏడుగురికి బెయిల్ నిరాకరణ

బెయిల్ పిటిషన్ల రద్దులో సిద్ధార్థ్ లూథ్రా ప్రస్తావించిన అంశాలు ఇవే..

విశాలాంధ్ర -విజయవాడ (వన్ టౌన్): సీనియర్ అడ్వకేట్ సిద్ధార్థ్ లూథ్రా వాదనలు వినిపించిన సందర్భంలో ఆంధ్రప్రదేశ్‌లో భారీ మద్యం కొనుగోలు అవకతవకల విచారణకు సంబంధించిన కేసులో నిందితులుగా ఉన్న ఏడుగురు వ్యక్తులు దాఖలు చేసిన సాధారణ బెయిల్ పిటిషన్‌లను విజయవాడలోని ఎస్పీఈ, ఏసీబీ కేసుల ప్రత్యేక న్యాయమూర్తి తిరస్కరించారు. సీనియర్ అడ్వకేట్ సిద్ధార్థ్ లూథ్రా సమర్పించిన వాదనలను న్యాయస్థానం పూర్తిగా సమర్థించింది. వరుస బెయిల్ పిటిషన్‌లపై అమలయ్యే న్యాయసూత్రాలు, ఆర్థిక నేరాల తీవ్రత, అలాగే చట్టం ప్రకారం దర్యాప్తు కొనసాగించే హక్కు ప్రాసిక్యూషన్‌కు ఉందన్న అంశాలను న్యాయస్థానం ధృవీకరించింది. లూథ్రా సమర్పించిన చట్ట, సాక్ష్య ఆధారాల వాదనలు, ప్రాముఖ్యత కలిగిన కేసులో ప్రాసిక్యూషన్ క్రమపద్ధతి, వాస్తవాల ఆధారంగా సాగిన వాదనను న్యాయస్థానం మన్నించింది.శాస్త్రీయ, వాంగ్మూల ఆధారాలు నేరాల తీవ్రతను ప్రైమా ఫేసీ స్థాయిలో నిర్ధారిస్తున్నాయని కోర్టు పేర్కొంది. ఈ వ్యాఖ్యల ద్వారా కోర్టు లూథ్రా సమర్పించిన వాస్తవ ఆధారాల బలం అంగీకరించి, ప్రాసిక్యూషన్ కేసు యొక్క విశ్వసనీయతను, నిబద్ధతను మరింత బలపరిచింది. తాత్కాలిక వైద్య బెయిల్ కోరిన సందర్భాల్లో, ప్రాసిక్యూషన్ ఇచ్చిన వైద్య సంరక్షణ హామీలను పరిశీలించిన న్యాయస్థానం, నిందితుల ఆరోగ్యంలో ప్రాణాపాయం కలిగించే పరిస్థితి ఏదీ లేదని నిర్ధారించింది. ఈ తీర్పులు లూథ్రా వాదించినట్లుగా, నిందితుల హక్కులను కాపాడుతూ, జరుగుతున్న దర్యాప్తు సమగ్రతను రక్షించే సమతుల్య న్యాయవిధానాన్ని ప్రతిబింబిస్తున్నాయి.

కొండ ప్రాంత నివాసితులకు శాశ్వత పరిష్కారం చూపాలి

రక్షణ గోడలు , డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తం... కూలిపోతున్న పేదల గృహాలు
50వ డివిజన్ కూలిపోయిన ఇల్లును పరిశీలించిన జి. కోటేశ్వరరావు

విశాలాంధ్ర-విజయవాడ: గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు కొండప్రాంతాలపై ప్రభావం చూపుతున్నాయని, దీంతో నివాసితులు తీవ్రంగా నష్టపోతున్నారని సీపీఐ నగర కార్యదర్శి జి. కోటేశ్వరరావు. నగరంలోని 50వ డివిజన్ ఒడుగు వారి వీధి కొండ ప్రాంతంలో చెక్క వీరమ్మ ఇల్లు పూర్తిగా ధ్వంసం అయ్యి ఆస్తి నష్టం వాటిల్లింది. సమాచారం తెలుసుకున్న జి. కోటేశ్వరరావు బుధవారం ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుఫాన్ కారణంగా అధికారులు తీసుకుంటున్న చర్యలలో భాగంగా ముందస్తుగా పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఎడతెరిపి లేని వర్షాలు కురుస్తుండా అధికారుల సూచనలు మేరకు ప్రజలు పలు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. వర్షాలతో ఇల్లు దెబ్బతినడం, పూర్తిగా కూలిపోవడంతో ఇప్పటికే నష్టపోయిన కుటుంబాలకు డిజాస్టర్ రిలీఫ్ నిధుల నుంచి తక్షణమే ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు తాడి పైడయ్య, డివిజన్ కార్యదర్శి మోకా దుర్గారావు, తిప్పాబత్తుల వెంకటేశ్వరరావు, జి. కృష్ణ, లంకె సాయి, సమితి విష్ణు, ఒడుగు శ్రీనివాసరావు, వెంకటరమణ, పీత శేఖర్, స్థానిక పార్టీ నాయకులు ఉన్నారు.

రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా డాక్టర్ హసీమ్ బేగ్

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా డా.హసీమ్ బేగ్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. సెప్టెంబరులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్‌కు ప్రభుత్వం విడుదల చేసిన జీవోలో భాగంగా మంత్రి కొల్లు రవీంద్ర, మాజీ ఎంపీ, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, ఎంపీ వల్లభనేని బాలసౌరి ఆశీస్సులతో బుధవారం అట్టహాసంగా రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ డా.హసీమ్ బేగ్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా డా.హసీమ్ బేగ్ మైనార్టీల అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. పార్టీలకు అతీతంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సమన్యాయం చేసి ప్రభుత్వం తమపై ఉంచిన బాధ్యతకు న్యాయం చేయాలని అన్నారు. టీడీపీ అభివృద్ధికి దీర్ఘకాలంగా కృషి చేస్తున్న డాక్టర్ హసీమ్ బేగ్ రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా కూడా రాణించాలని, పార్టీని నమ్ముకున్న ప్రతి కార్యకర్త, నాయకులకు పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ చైర్మన్ మౌలానా ముస్తాక్ సాహెబ్, వీసీ, ఎండీ యాకూబ్ బాషా, డిప్యూటీ సెక్రటరీ ఏపీ సచివాలయం సుధాకర్, స్టేట్ మైనారిటీ అధికారులు, బోర్డు సభ్యులు పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన 156వ బోర్డు సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఆ ఎజెండాలపై చర్చించి ఆమోదం తెలపడం జరిగింది.

CHANGE OF NAME

I, PATNALA HIMASRI (Old Name) D/o Patnala Suresh Resident of Door. No. 24-3-25, Ramanagar, Vijayawada-520 003. N.T.R. Dist., A.P. I have Changed my Name as **PATNALA HIMASREE (New Name) D/o Patnala Suresh.** Hereafter my Name is known as **PATNALA HIMASREE (New Name) D/o Patnala Suresh** for all purposes.

ప్రకటన

నా క్లయింటు మూల్పూరి సామ్రాజ్యం, భర్త సూర్యప్రకాశరావు, ఫ్లాట్ నెం. 301, బ్లాక్ నెం. ఎ, నారారెసిడెన్సీ, నారావారి వీధి, పటమటలంక, వెంకటేశ్వరపురం, విజయవాడ వారి సంజాయిషి పొంది తెలియచేయునది ఏమనగా...

నా క్లయింట్‌కు విజయవాడ, పటమట, బెంజిసర్కిల్ సమీపంలో WTS No: 140లో గల H.R.T. ప్లాజ అనే అపార్టుమెంటులో 4వ ఫ్లోర్‌లో FF1 లో గల ఫ్లాటు కలదు. సదరు ఫ్లాట్ దస్తావేజుల నెం. 1340/2022, పటమట సబ్ రిజిస్ట్రారు, విజయవాడ వారి వద్ద ది. 15-04-2022న క్రయం పొంది రిజిష్టరు కాబడిన దస్తావేజును, విజయవాడ, సూర్యారావుపేట నందుగల బ్యాంకునందు లోను నిమిత్తం ది. 24-10-2025వ తేదీన మధ్యాహ్నం 12 గం॥ల సమీపంలో ఆటోలో, సివిల్ కోర్టు వద్దకు వచ్చి ఫొటోస్టాట్ తీసుకుని బ్యాంకుకు వెళ్ళి మాట్లాడుటకు వెళుతుండగా సదరు దస్తావేజు దారిలో ఎక్కడో జారి పోయినవి. నేను వెనక్కి వెళ్ళిచూడగా ఎక్కడా దొరకలేదు. సదరు దస్తావేజు ఎవరికైనా దొరికిన యెడల మాకు గానీ, మా క్లయింట్‌కు గానీ అందజేయగలరు. సదరు దస్తావేజు ద్వారా ఎటువంటి లావాదేవీలు, అన్యాక్రాంతములు చేసిన నా క్లయింటును బైండు చేయజాలవు. అట్టివారు మేము తీసుకొను క్రిమినల్ సివిల్ చర్యలకు బాధ్యులగుదురు అని తెలియచేయుచున్నాము.

చలసాని అజయ్‌కుమార్, న్యాయవాది
జడగంవారి వీధి, సూర్యారావుపేట, విజయవాడ
సెల్ : 94407 22222
విజయవాడ, తేది : 27-10-2025

పునరావాస కేంద్రాల్లో సీపీఐ నాయకుల పర్యటన

విశాలాంధ్ర-తిరువూరు: మొంథాతో నివాసాలను కోల్పోయిన బాధితుల కోసం తిరువూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలను బుధవారం సీపీఐ నాయకులు సందర్శించారు. కేంద్రాలలో తాగునీరు, భోజన వసతులు ఎలా ఉన్నాయో పరిశీలించి, అధికారులను ప్రశ్నించారు. పునరావాస కేంద్రాల్లో తాత్కాలికంగా ఉంటున్న వారికి జలుబు, జ్వరంతో బాధపడేవారికి అందిస్తున్న వైద్య సేవలు, మందులు, ఫస్ట్ ఎయిడ్ సదుపాయాలపై వైద్య సిబ్బందిని అడిగి వివరాలను తెలుసుకున్నారు. మున్సిపాలిటీ ఉద్యోగులు పునరావాస కేంద్రాల్లో నిరంతరం పనిచేస్తూ పరిసరాలను శుభ్రంగా ఉంచడాన్ని సీపీఐ నేతలు అభినందించారు. పునరావాస కేంద్ర పరిశీలనకు వచ్చిన ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ న్యాయమూర్తి అట్లూరి సింధూరని సీపీఐ బృందం కలిసి, బాధితులకు దుప్పట్లు, చాపలు పంపిణీ చేయాలని సూచించారు. బాధితుల రక్షణకై నిత్యం కేంద్రాన్ని పర్యవేక్షిస్తున్న పోలీసులు, వైద్యాధికారులు, మున్సిపాలిటీ సచివాలయ సిబ్బంది అధికారులపై సీపీఐ నాయకులు ప్రశంసలు కురిపించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఎస్కే నాగుల్ మీరా, పట్టణ కార్యదర్శి మాలపాటి ఉదయ్, ఏఐటియుసి నియోజకవర్గ అధ్యక్షుడు ఎస్కే మీరా, తదితరులు పాల్గొన్నారు. సీపీఐ అభ్యర్థన మేరకు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాధితులకు దుప్పట్లు, చాపల ను ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి అట్లూరి. సింధూర పంపిణీ చేసారు.

తుపాను బాధితులకు ఎమ్మెల్యే పరామర్శ

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలం కూచిపూడి రోడ్‌లోని పెట్రోలు బంకు సమీపంలోని మొంథా తుఫాను సందర్భంగా వేసిన గాలులకు రెండు పూరిపాకలపై పడిన భారీ వృక్షంతో నిర్వాసితులైన కుటుంబాలను బుధవారం ఎమ్మెల్యే వర్లకుమార్ రాజా పరామర్శించారు. వారి కుటుంబ వారిని పరామర్శించి ఆ రెండు కుటుంబాలకు చెరొక రూ.10 వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. తహశీల్దార్ కే మస్తాన్, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ లింగమనేని రామలింగేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ దోనేపూడి శివరామయ్య, కృష్ణాజిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు నన్నపనేని వీరేంద్ర పాల్గొన్నారు. పెదపూడిలో బాధితులను పరామర్శించి వారికి దుప్పట్లుపంపిణీ చేశారు.

తుఫాన్ బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే వర్ల

విశాలాంధ్ర-పమిడిముక్కల: తాడంకి పునరావాస కేంద్రంలో మొంథా తుఫాన్ బాధితులను ఎమ్మెల్యే వర్ల కుమార రాజా పరామర్శించారు. పునరావాస కేంద్రంలో అందుతున్న సదుపాయాలు గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అందరిని ఆదుకుంటుందని అధైర్యపడవద్దని ధైర్యం చెప్పారు.

సస్యరక్షణ చర్యలు చేపట్టండి

విశాలాంధ్ర-చల్లపల్లి : తుఫాను వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో వరిపంటలో మానిపండు తెగులు, పాముపొడ తెగులు, అగ్గితెగులు, సుడిదోమ ఆశించే అవకాశం ఉండటంతో శాస్త్రవేత బిలు, వ్యవసాయ అధికారుల సూచనల మేరకు వెంటనే తగిన సస్యరక్షణ చర్యలు చేపట్టాలని చల్లపల్లి ఏవో కె.మురళీకృష్ణ రైతులకు విజ్ఞప్తి చేశారు. బుధవారం తుఫాను ప్రభావిత గ్రామాల్లో పర్యటించిన ఆయ న రైతులతో మాట్లాడి సూచనలు అందించారు. పొలంలో నిలబడిన వర్షపునీటిని చిన్నచిన్న కాలువల ద్వారా బయటకు పంపించాలన్నారు. వెలివోలు, యార్లగడ్డ, వక్కలగడ్డ, పురిటిగడ్డ, పాగోలు, లక్ష్మీపురంలలో ఏవో పర్యటించారు. ఈ కార్యక్రమంలో వీఏఏలు, రైతులు పాల్గొన్నారు.

హనుమానుల, మల్లుపెద్ది జీవితం నేటితరానికి ఆదర్శనీయం

విశాలాంధ్ర-చల్లపల్లి : హనుమానుల శివరామకృష్ణ, మల్లుపెద్ది కృష్ణమోహన్ జీవితం నేటి తరానికి ఆదర్శనీయమని సీపీఐ కృష్ణా జిల్లా సహాయ కార్యదర్శి అడ్డాడ ప్రసాద్‌బాబు, రైతు సంఘం రాష్ట్ర నాయకులు హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీలు పేర్కొన్నారు. దివి తాలూకా కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకులు హనుమానుల శివరామకృష్ణ, మల్లుపెద్ది కృష్ణమోహన్ 27వ వర్ధంతి మండల పరిధిలోని వక్కలగడ్డలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన నాయకులు మాట్లాడుతూ తాము నమ్మిన కమ్యూనిస్టు సిద్ధాంతాలకు కట్టుబడి కడవరకు పార్టీకి సేవలు అందించిన శివరామకృష్ణ కృష్ణమోహన్ల జీవితం నేటితరానికి ఆదర్శనీయమన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ అభివృద్ధికి అహర్నిశలు పరితపించేవారని, వక్కలగడ్డలో కమ్యూనిస్టు పార్టీ బలోపేతానికి వారు చేసిన కృషి అనిర్వచనీయమైనదన్నారు. వక్కలగడ్డ గ్రామ అభివృద్ధికి, మౌలిక సదుపాయాలు కల్పించుటలో మల్లుపెద్ది రామసుబ్బయ్య, హనుమానుల వెంకటేశ్వరరావు, రవణవరపు వెంకటేశ్వరరావులతో కలిసి ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. నేటి తరం కమ్యూనిస్టు నాయకులు వారి స్ఫూర్తిని కొనసాగించే విధంగా బాటలు వేశారనిపేర్కొన్నారు. నిస్వార్థ ప్రజా సేవకులుగా ప్రజల మందప్రజల మన్ననలు పొందారని తెలిపారు. కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతానికి కట్టుబడి పేద ప్రజల అభివృద్ధికై నిరంతర పోరాటం కొనసాగించారని పేర్కొన్నారు. వారి ఆశయ సాధన కోసం కమ్యూనిస్టు పార్టీ శ్రేణులు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి మల్లుపెద్ది రత్నకుమారి మాట్లాడుతూ మహిళా సాధికారత కోసం శివరామకృష్ణ, కృష్ణమోహన్లు పరితపించే వారన్నారు. మహిళలు ఆర్థికంగా బలపడిన నాడే కుటుంబాలు బాగుపడతాయని నమ్మిన శివరామకృష్ణ, కృష్ణమోహన్లు మహిళా సాధికారత కోసం అనేక ఉద్యమాలు చేశారని గుర్తు చేశారు. సీపీఐ అవనిగడ్డ నియోజకవర్గ నాయకులు కొల్లూరు శ్రీధర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వక్కలగడ్డ తొలితరం సీపీఐ నాయకులు గూడూరు బాలకోటయ్య కుమార్తె గూడూరు భాగ్యలక్ష్మి, శివరామకృష్ణ కృష్ణమోహన్లతో తమకున్న అనుబంధాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు మల్లుపెద్ది బోసు, పాలడుగు రత్నబాబు, మల్లుపెద్ది జగన్ మోహన్ రావు, అల్లూరి బాబురావు, అట్లూరి వెంకటేశ్వరరావు, మల్లుపెద్ది రాజా, హనుమానుల రాణి కుమారి తదితరులు పాల్గొన్నారు. తొలుత పార్టీ నాయకులు హనుమానుల శివరామకృష్ణ, మల్లుపెద్ది కృష్ణమోహన్ల చిత్రపటానికి పూలమాల వేసి విప్లవ జోహార్లు అర్పించారు.

ప్రజల క్షేమమే ప్రథమ ధ్యేయం : మేయర్ భాగ్యలక్ష్మి

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : ప్రజల క్షేమమే ప్రథమ దేయంగా కొండ ప్రాంత నివాసులు కోసం నగరంలో 41 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశామని నగర మేయర్ భాగ్యలక్ష్మి తెలిపారు. వర్షాలు కారణంగా ఇబ్బందులు పడుతున్న ప్రజలందరికీ కార్పొరేషన్ అండగా ఉంటుందని ఆమె హామీ ఇచ్చారు. మొంథ తుఫాన్ కారణంగా విజయవాడ నగరంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కొండ ప్రాంతాల్లో నివసించే ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో, వారి కోసం నగరపాలక సంస్థ విస్తృత స్థాయిలో పునరావాస చర్యలు చేపట్టినట్లు తెలిపారు. సర్కిల్-1 పరిధిలో 15, సర్కిల్-2 పరిధిలో-16, సర్కిల్-3 పరిధిలో-10 కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ఈ కేంద్రాల్లో ప్రజలకు పూర్తిస్థాయిలో మరుగుదొడ్లతో పాటు, వైద్య సేవలు కూడా అందుబాటులో ఉంచామని, డీఎంహెచ్‌వో ద్వారా వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా వైద్య సహాయం అందిస్తున్నామని వివరించారు. బుధవారం లెక్కల ప్రకారం, మూడు నియోజకవర్గాల్లో కలిపి మొత్తం 349 మంది ప్రజలు పునరావాస కేంద్రాల్లో బస చేస్తున్నారని తెలిపారు. సర్కిల్-1లో 178 మంది, సర్కిల్-2 లో 115 మంది, సర్కిల్-3 లో 53 మంది ఉంటున్నట్లు తెలిపారు. ఇబ్బందులు పడుతున్న ప్రజలకు కార్పొరేషన్ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

రోడ్లపైన వర్షపు నీటి నిల్వలు లేకుండా చర్యలు : కమిషనర్ ధ్యానచంద్ర

రోడ్లపైన వర్షపు నీటి నిల్వలు లేకుండా చర్యల తీసుకుంటున్నామని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. నగర పర్యటనలో భాగంగా బందర్ రోడ్, లయోలా కాలేజ్ రోడ్, జమ్మి చెట్టు సెంటర్, సిద్ధార్థ కాలేజ్ రోడ్డు, ఈఎస్ఐ రోడ్, ఏలూరు రోడ్, బస్టాండ్ నేషనల్ హైవే, భారతినగర్, ఫార్చ్యూన్ మురళి పార్క్ రోడ్ ప్రాంతాల్లో కమిషనర్ బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షపు నీటి నిల్వలను ఎక్కడ నిలవకుండా ఎయిర్ టెక్ మిషిన్లు, గల్పర్‌లతో ఎప్పటికప్పుడు తొలగించాలని, మొన్సూన్ రెస్పాన్స్ టీం అప్రమత్తంగా ఉంటూ రోడ్డుపైన నీటి నిల్వలు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ పర్యటనలో సీఎంవోహెచ్ డాక్టర్ కే.అర్జునరావు, సిబ్బంది పాల్గొన్నారు.

తుఫాను నేపథ్యంలో అధికారులు అప్రమత్తం : కమిషనర్

మొంథా తుఫాను నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని నగరపాలక సంస్థ ధ్యానచంద్ర ఆదేశించారు. మంగళవారం రాత్రి 11 గంటల సమయంలో తూఫాన్‌కు కురుస్తున్న భారీ వర్షంలో ఈదురు గాలుల వల్ల నగరంలో పరిస్థితులను పరిశీలించేందుకు పిన్నమనేని పాలీ క్లినిక్ రోడ్, నిర్మల కాన్వెంట్ రోడ్డు, భానునగర్ రోడ్, వన్‌టౌన్ అండర్ ప్రాస్, దుర్గాపురం ప్రాంతాలను పరిశీలించారు. మొంథ తుఫాన్ నేపథ్యంలో కురుస్తున్న వర్షాలకు రోడ్లపై వర్షపునీటి నిల్వలను మాన్సూన్ రెస్పాన్స్ టీం తొలగిస్తున్న పనితీరును పర్యవేక్షించారు. జోనల్ కమిషనర్ రమ్య కీర్తన, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సామ్రాజ్యం, ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, శానిటరీ సిబ్బంది పాల్గొన్నారు.

పెడన మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం

విశాలాంధ్ర-పెడన : పెడన మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం మునిసిపల్ చైర్పర్సన్ కటకం. నాగ కుమారి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో అజెండా పై చర్చ లేకుండానే బుధవారం ఏర్పాటు చేసిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశం ముగిసింది. అజెండా లోని 8 అంశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకునేందుకు ఈ సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశం ప్రారంభానికి ముందే 12 వ వార్డు కౌన్సిలర్ మట్టా. శివ పావని లేసి తుఫాన్ సమయంలో సమావేశం ఎందుకు ఏర్పాటు చేసారని ప్రశ్నించారు. అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి సహాయక చర్యలు పర్యవేక్షిస్తు ఉండగా సమావేశం ఏర్పాటు చేయడం సమంజసం కాదని వాదించారు. తుఫాన్ సమయంలో సమావేశం ఎందుకు ఏర్పాటు చేశారో చెప్పాలని ఆమె కమిషనర్ ని ప్రశ్నించారు. దీనిపై కమిషనర్ బదులుస్తూ నిబంధనల ప్రకారం నెలకు ఒకసారి సమావేశం ఏర్పాటు చేయాల్సి ఉన్నందున ఈ సమావేశం ఏర్పాటు చేసామని అన్నారు. తుఫాన్ పట్ల తాము అప్రమత్తం గానే ఉన్నామని అన్నారు. కౌన్సిలర్లు కటకం. ప్రసాద్, గరికిముక్కు చంద్రబాబు మాట్లాడుతూ మున్సిపల్ అధికారులు సిబ్బంది వార్డులలో పర్యటించి చక్కగా పని చేసారని ప్రశంసించారు. శివ పావని మాట్లాడుతూ ఉండగానే అజెండా లోని అన్ని అంశాలను ఆమోదిస్తున్నామంటూ వైసీపీ కౌన్సిలర్లు లేచి బయటికి వెళ్ళి పోయారు. దింతో అజెండా లో అంశాలపై చర్చ జరగకుండా నే సమావేశం ముగిసింది. ఈ సమావేశం లో కమిషనర్ లింగంరెడ్డి. చంద్రశేఖరరెడ్డి, మేనేజర్ మట్టా. రాజా, ఇంచార్జ్ టి పి ఓ బండి. కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE PRL. SENIOR CIVIL JUDGE AND JMFC AT ANEKAL
O.S.NO.852/2012

BETWEEN
K. Lokesh Reddy, S/o Late Krishna Reddy,
Since dead represented by his Lrs
1. Mr. Girish. L, S/o Late K. Lokesh Reddy, Aged about 24 years,
2. Mr. Mani. L, S/o Late K. Lokesh Reddy, Aged about 20 years,
Both are residing at, Muneshwara Layout, Bannerghatta Road, Near Hulimavu Post Office, Hulimavu, Bangalore - 560 076.
....Plaintiffs
And
Smt. Gowramma and others
....Defendants

COURT NOTICE TO THE DEFENDANT NO. 21

21. P.V.D Prasad, S/o Sathyanarayana, Major in Age, R/at: No. 104, Lokesh Towers, Near Maduloka Mantapa, Moghalurajapuram, Vijayawada-10..

WHEREAS, **K. Lokesh Reddy**, S/o Late Krishna Reddy have instituted the above suit against the defendants for the relief of partition and declaration and other reliefs in respect of 1) land bearing Sy No. 82/4 measuring to an extent of 02 acre 15 guntas, Situated at, Kethaganahalli Village, Attibele Hobli, Anekal Taluk, Bangalore Urban District, bounded on; East by: Property belongs to Venkatagowiyappa, West by property belongs to Nanjappa Reddy, North by : Gramatana and South by Property belongs to Lakshmana Reddy, 2) land bearing Sy No. 94/3 measuring to an extent of 01 acre 18 guntas, Situated at, Kethaganahalli Village, Attibele Hobli, Anekal Taluk, Bangalore Urban District, bounded on; East by: Property belongs to Soorappa, West by property belongs to Ajja Reddy Ramaiah, North by Property belongs to Yellappa S/o Lingappa and South by: Property belongs to Pete Muniswamy Reddy, 3) land bearing Sy No. 87/2 measuring to an extent of 02 acre 36 guntas, Situated at, Kethaganahalli Village, Attibele Hobli, Anekal Taluk, Bangalore Urban District, bounded on; East by Property belongs to Nanja Reddy, West by: Road, North by : Property belongs to Ramaiah and South by Property belongs to Lakshmana Reddy, 4) land bearing Sy No. 83/3 measuring to an extent of 0-03 guntas, Situated at, Kethaganahalli Village, Attibele Hobli, Anekal Taluk, Bangalore Urban District, bounded on; East by: House belongs to Yellappa, West by: Government Road, North by Private property and South by: Land belongs to Nanjunda Reddy 5) land bearing Sy No. 85/4 measuring to an extent of 0-17 guntas, Situated at, Banahalli Village, Attibele Hobli, Anekal Taluk, Bangalore Urban District, bounded on; East by: Property belongs to Kuguru Yellappa, West by: property belongs to Nanjappa Deekshith, North by Property belongs to Muniyappa and Motappa and South by Property belongs to Thimmaraya Reddy and Chinna Reddy 6) land bearing Sy No. 84/3 measuring to an extent of 1-04 guntas, Situated at Banahalli Village, Attibele Hobli, Anekal Taluk, Bangalore Urban District, bounded on; East by: Property belongs to Kuguru Yallappa, West by: property belongs to Nanjappa Deekshith, North by Property belongs to Akkamma W/o H.M. Rama Reddy and South by : Property belongs to Narayana Reddy, Sumithramma & Yalla Reddy and 7) land bearing khaneshumari No.3/10, measuring East to West 54 feets, North to South 57 feets and Totally measuring 3078 Square feets, Situated at, Kitaganahalli Village, Attibele Hobli, Anekal Taluk, Bangalore Urban District, bounded on; East by: Road, West by Siddamma's Property, North by Chennaswamy's property and South by : Property No. 82/4. You the defendant No.21 and may to appear in this court, in person or by pleader duly instructed and able to answer all material questions relating to the above case on **27/02/26 at 11.00 AM** and answer the claim and further you are hereby directed to file statement of your defense in the above case.

Take notice that, in default of your appearance on the day before mentioned the case will be heard and determined in your absence.

Given under my hand and the seal of the court this **23rd day of October 2025.**

By the Order of Court
Chief Ministerial Officer
Senior Civil Judge & J.M.F.C Court Anekal

Advocate for plaintiff
MALLIKARJUNA B.K. BA., LLB.
ADVOCATE
Mahadeshwara Complex, 1st Floor, Attibele Road, Anekal Town, Bangalore-562 106.

మొంథా బీభత్సం

విశాలాంధ్ర-చల్లపల్లి : మొంథా తుఫాను చల్లపల్లి మండలంలో బీభత్సం సృష్టించింది. మంగళవారం సాయంత్రం నుంచి బుధవారం తెల్లవారుజాము వరకూ తీరప్రాంతాన్ని తలపించేలా ఈదురుగాలులు వీయటంతో భారీ వృక్షాలు నేలకొరిగాయి. బందరు రోడ్డు, నడకుదురు రోడ్డు, బైపాస్ రోడ్డు, పాగోలు రోడ్డుతోపాటు వక్కలగడ్డ తదితర గ్రామాల్లోనూ, ప్రధానంగా కరకట్టపై అడుగడుగునా చెట్లు విరిగిపడ్డాయి. విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిచిపోవటంతో గాఢాంధకారంలో రాత్రివేళ ప్రజలు ఇబ్బందులు పడ్డారు.

సమిష్టిగా సహాయక చర్యలు

తుఫాను ప్రభావంతో వీచిన బలమైన ఈదురుగాలులకు గ్రామాల్లో చెట్లు విరిగి నేలపై పడ్డాయి. చల్లపల్లి-బందరు రోడ్డు, చల్లపల్లి నడకుదురు రోడ్డు, బైపాస్ రోడ్డు, కరకట్టపైనా ప్రధానంగా పెద్దఎత్తున చెట్లు విరిగి రోడ్డుకు అడ్డంగా పడిపోవటంతో ప్రజల రాక పోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. స్వచ్ఛ చల్లపల్లి కార్యకర్తలు, రెడ్ క్రాస్ వాలంటీర్లు, పంచాయతీ, విద్యుత్ సిబ్బంది, స్థానికులు సహకారం అందించటంతో చల్లపల్లి సీఐ కె.ఈశ్వరరావు, ఎస్ఐ పిఎస్వి.సుబ్రహ్మణ్యం, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కృష్ణాజిల్లా ఛైర్మన్ డాక్టర్ డిఆర్ కె.ప్రసాద్, సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, అధికారులు స్వయంగా సహాయక చర్యలు చేపట్టారు.

సహాయకచర్యల్లో అధికారులు

విశాలాంధ్ర-పెదపారుపూడి : మొంథా తుఫాన్ ప్రభావంపై కృష్ణా జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ ఫర్హీన్ జాహిద్, గుడివాడ ఆర్డీవో జి. బాలసుబ్రమణ్యం, తహసీల్దార్ బి. శ్రీను నాయక్, వెంట్రప్రగడ పిఏసిఎస్ సొసైటీ అధ్యక్షుడు కూచిపూడి సుబ్బయ్య చౌదరి ఆధ్వర్యంలో వరి పంట పొలాలను బుధవారం పరిశీలించారు. ఎస్సై ప్రవీణ్ కుమార్ రెడ్డి, విఆర్ఓ ఫణి కుమార్, పంచాయతీ కార్యదర్శి సాగర్ రాణి, తదితరులు పాల్గొన్నారు.

అతలాకుతలం చేసిన మొంథా తుఫాను

విశాలాంధ్ర, కూచిపూడి : మొవ్వ మండలంలో ఒకవైపు పడిపోయిన చెట్లు మరొకవైపు పడిపోయిన వరి పొలాలు ఇంకొకవైపు విద్యుత్ స్తంభాలు విరిగిపోయాయి. విద్యుత్ వైర్లపై చెట్లు పడి 52 స్తంభాలు విరిగినట్లుమొవ్వ విద్యుత్ శాఖ ఏఈ కే ఎన్ వివి రమేష్ బాబు బుధవారం సాయంత్రం తెలిపారు.

నేలకొరిగిన వరిపొలాలు

వరి పొలాలు నీటమునిగినాయి. బీ.పీ.టీ సాగు చేసిన గ్రామాలలో నీట మునిగిన పైరు ఇప్పుడిప్పుడే మొలకలు వస్తున్నట్లు సమాచారం. బుధవారం మొవ్వ సబ్ డివిజన్

వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సూరపనేని శ్యామల, మొవ్వ ఏవో బి సురేష్ బాబు నాయక్‌లు ఆయా సచివాలయాల విఏఏలతో కలసి గ్రామాలలో పర్యటించి అంచనాల తయారు చేశారు. కూచిపూడి, బార్లపూడిలో వీ.ఏ.ఏ. ఎం శ్రావణి సూచనలతో పడిపోయిన వరి పంటను నీటిలో నుంచి తీసి కట్టలు కత్తినుంచో పెట్టుకోవడం లో రైతులు చర్యలుచేపట్టుకున్నారు.

తప్పిన ముప్పు.. అప్రమత్తతలో అధికారులు

విశాలాంధ్ర, విస్సన్నపేట : తుఫానుతో తలెత్తిన ముప్పు అధికారులు అప్రమత్తంగా వ్యవహరించటంతో అదుపులో ఉంది. తుఫాను కారణంగా బుధవారం ఉదయం నుంచి చలిగాలుల తీవ్రత, మంగళవారం సాయంత్రం, బుధవారం ఉదయం వర్షం కురిసింది. స్థానిక బీజేఆర్ నగర్‌లో మాత్రం డ్రైనేజీ వ్యవస్థలో లోపం కారణంగా సమస్య తలెత్తటంతో తహశీల్దారు కె.లక్ష్మీకళ్యాణి, ఎంపీడీవో సిహెచ్. చిన్నరాట్నాలు, పంచాయతీ కార్యనిర్వహణాధికారి హరికుమార్‌లు హుటాహుటిన అక్కడికి చేరుకుని, పరిస్థితిని చక్కదిద్దారు. మరోవైపు అధికారుల బృందం మండలవ్యాప్తంగా చెరువు కట్టలు, వాగులను పర్యవేక్షించారు.

రహదారి దుస్థితిపై ఆందోళన

విశాలాంధ్ర, విస్సన్నపేట : తమ గ్రామంలోని రహదారిపై ఎన్నిసార్లు అర్జీలు ఇచ్చినా ఫలితం లేదని పేర్కొంటూ కొండపర్వ గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త బొట్ల శివసత్యనారాయణ బుధవారం వినూత్న రీతిలో ఆందోళన చేపట్టారు.

పునరావాస కేంద్రాల్లో సహాయక చర్యలు

విశాలాంధ్ర - గుడివాడ : నియోజకవర్గంలో మొంతా తుఫాన్‌తో నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలను కూటమి నాయకులు సదర్శించి భోజనాల ఏర్పాటు బుధవారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు బూరగడ్డ శ్రీకాంత్, టిడిపి నాయకులు వెనిగండ్ల నాని, చేకూరి జగన్‌మోహన్, పాండ్రాజు సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీలను తక్షణమే మెరుగు పర్చాలి : రావి

విశాలాంధ్ర-గుడివాడ : మొంథా తుఫాను భారీ వర్షాలు నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, అధికారులు తక్షణమే డ్రైనేజీలు, కాలవులోని గుర్రపు డెక్కను మెరుగు పర్చాలని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంక

టేశ్వరరావు అన్నారు. బుధవారం ఈ సందర్భంగా రావి మొంథా తుఫాను ప్రభావంతో భారీ వర్షాలు కురువనున్న దృష్ట్యా గుడ్లవల్లేరు మండలంలో పర్యటించారు. అనతరం ఎంపిడివో కార్యాలయంలో అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో టిడిపి గుడ్లవల్లేరు, రూరల్ మండల అధ్యక్షులు బాపయ్యచౌదరి, వాసే మురళిటిడిపి నాయకులు వెనిగండ్ల రామకృష్ణ (నాని), జనసేన నాయకులు బురగడ్డ శ్రీకాంత్, గుడివాడ మార్కెట్ యార్డ్ చైర్మన్ రవికుమార్, కొడాలి రామరాజు, ఈడే మోహన్, పండ్రాజు సాంబశివ రావు, తదితర నాయకులు అధికారులు పాల్గొన్నారు.

నేలకూలిన విద్యుత్ స్తంభాలు

జాతీయ రహదారిపై నేలకూలిన విద్యుత్ స్తంభాలను రూరల్ ఎస్ఐ చంటిబాబు బుధవారం పరిశీలించి వాటిని తొలగించేల ఏర్పాటు చేశారు. బుధవారం మొంథా తుఫాన్ కారణంగా రూరల్ మండలంలోని రామనపూడి జాతీయ రహదారిపై నేలకూలిన స్తంభాలను విద్యుత్ అధికారులతో మాట్లాడి తొలగించేలా ఏర్పాటు చేశారు.

రైతులను ఆదుకోవాలి : మాజీ ఎమ్మెల్యే సింహాద్రి

విశాలాంధ్ర-మోపిదేవి : మోపిదేవి మండల పరిధిలోని మోపిదేవి లంక, నాగాయతిప్ప గ్రామాల్లో మాజీ ఎమ్మెల్యే రైతు విభాగం రీజనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ సింహాద్రి రమేష్‌బాబు పర్యటించి, పంట పొలాలను,

ముంపు ప్రాంతాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మోపిదేవి మండల పార్టీ అధ్యక్షులు గరికపాటి వెంకటేశ్వరరావు(బుల్లి), వైసీపీ జిల్లా కార్యదర్శులు మొర్ల శ్రీనివాసరావు, లింగం జగదీష్ కుమార్, వైసీపీ నియోజకవర్గ పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షులు బండారు సూరిబాబు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు

పంటలను పరిశీలించిన ఈఓ శివ ప్రసాద్

విశాలాంధ్ర-గన్నవ రం : మొంథా తుఫాన్ వర్షాల ప్రభావంతో, నేలకు వాలిన మరియు ముంపుకు గురైన వరి పొలాలను, ముస్తాబాద్, సవారిగూడెం గ్రామాలలో బుధవారం ఈ ఓ శివప్రసాద్ మండల వ్యవసాయ అధికారి పరిశీలించారు.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ, రైతు సోదరులు వెంటనే పొలాల్లో ఎక్కువగా ఉన్న నీటిని మోటార్ల ద్వారా గాని, చిన్న కాలువలుగా చేసి గాని నీటిని తొలగించాలని రైతులకు తెలిపారు.

పునరావాస కేంద్రాలను పరిశీలించిన డిప్యూటీ కలెక్టర్

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వమండలంలో ఏర్పాటుచేసిన ఏడు తుఫాను పునరావాస కేంద్రాలను బుధవారం తాసిల్దార్ కే మస్తాన్ తో కలసి మండల ప్రత్యేక అధికారిగా ఉన్న డిప్యూటీ కలెక్టర్ (సమగ్ర శిక్ష అభియాన్ ఏ.పి.సి)కుముదిని సింగ్ పరిశీలించి సంతృప్తి వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా ఆమె నిడుమోలుకేంద్రంలో భోజన సదుపాయాలను పరిశీలించికుటుంబాలకు దగ్గరుండి స్వయంగా వడ్డించారు. నిడుమోలు కేంద్రాన్ని మొవ్వ ఏ.ఎం.సి. చైర్మన్ దోనేపూడి శివరామయ్య పరిశీలించారు. ఆర్.ఐ.ఏ. విజయదుర్గ, పంచాయతీ కార్యదర్శి ఈడే వీర హనుమాన్ గౌడ్, వీఆర్వో ఏ రవి సచివాలయ సిబ్బంది, పాల్గొన్నారు.

తుపాను బాధితులకు దుప్పట్ల పంపిణీ

విశాలాంధ్ర-బంటుమిల్లి :- మానవునిసేవయే మాధవునిసేవగా బావించి మొంథా తుఫాన్ ప్రభావిత ప్రాంతాలలో సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్న ప్రతిఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నానని బంటుమిల్లి తహశీల్దార్ కాగిత పూర్ణచంద్రరావు అన్నారు. ఎల్ఐఆర్ ఫౌండేషన్ అధినేత లింగం నాగేశ్వరరావు బుధవారం తుఫాన్ ప్రభావిత ప్రాంతాలలో సుమారు 800 కుటుంబాలకు తహశీల్దార్ కాగిత పూర్ణచంద్రరావు చేతులమీదుగా దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో మండల నీటిసంఘం అధ్యక్షులు బొర్ర కాశీ, ఆర్ఐ బత్తుల శివ శంకర్, వీఆర్ఓ పాల్గొన్నారు.

ముంపు నివారణకు చర్యలు : ఎమ్మెల్యే యార్లగడ్డ

విశాలాంధ్ర-గన్నవరం : విజయవాడ రూరల్ మండలం ప్రసాదంపాడులో రోడ్డుపై కొద్దిపాటి వర్షానికి ముంపు బారిన పడుతున్నాయని తక్షణమే వర్షపు నీరు బయటకు పోయేందుకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అధికారులు ఆదేశించారు. బుధవారం ప్రసాదంపాడులో ముంపు ప్రాంతాలను పరివేక్షించారు ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గూడవల్లి నరసింహారావు, జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు గుజ్జర్లపూడి బాబురావు నాయకులు పాల్గొన్నారు.

తుఫాన్ నష్టాన్ని భర్తీచేస్తాం : ఎమ్మెల్యే కాగిత

విశాలాంధ్ర-బంటుమిల్లి :- మొంథా తుఫాను వల్ల కలిగిన నష్టంపై ప్రాథమిక అంచనాలు త్వరితగతిన రూపొందించి యుద్ధప్రాతిపదికన భర్తీచేస్తామని ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ ప్రజలకు, రైతులకు భరోసా కల్పించారు. బుధవారం ఎమ్మెల్యే మండలంలోని మల్లేశ్వరం మార్కెట్ యార్డ్‌లో తుఫానుతో కూలిపోయిన చెట్లను, కృత్తివెన్ను మండలంలోని ఇంతేరు గ్రామం వెళ్ళు సముద్రపు కోతకు గురైన రోడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా మొంథా తుఫాను వల్ల కలిగిన నష్టంపై ప్రాథమిక అంచనాలు త్వరితగతిన తయారు చేయాలని అదేశించారు. కూటమి నాయకులు కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉండి తుఫాను తదనంతర సహాయ కార్యక్రమాల్లో అధికారులతోపాటు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

రాజధానికి నిలిచిపోయిన రాకపోకలు

విశాలాంధ్ర-తుళ్లూరు : అమరావతి రాజధాని ప్రాంత మైన తుళ్లూరు మండలం పెదపరిమి వద్ద కోటేళ్ల వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. నిరంతర వర్షాలతో వాగు పొంగిపొర్లి రహదారిని ముంచెత్తింది. దీంతో గుంటూరు వైపు నుంచి రాష్ట్ర సచివాలయం, హైకోర్టు దిశగా వెళ్తున్న వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. ప్రస్తుతం వాగు నీటి మట్టం పెరగడంతో చిన్న వాహనాల రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. అత్య వసర అవసరాల కోసం కొందరు ట్రాక్టర్ సహాయంతో వాగు దాటే ప్రయత్నం చేస్తున్నారు. ఈ వాగు ఉధృతి కారణంగా పరిసర ప్రాంతాల్లోని పంట పొలాలు నీట మునిగాయి. రాజధాని ప్రాంతానికి వెళ్లే రహదారులు తాత్కాలికంగా మూసి వేయబడటంతో ప్రజలు ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తున్నారు. అధికారులు పరిస్థితిని పర్యవేక్షిస్తూ వాగు నీటి మట్టం తగ్గిన తర్వాత మాత్రమే రాకపోకలు పునరుద్ధరించనున్నట్లు తెలిపారు.

గర్భిణీని క్షేమంగా హాస్పిటల్‌లో చేర్చిన ఆశ కార్యకర్త

విశాలాంధ్ర-పెదకూర పాడు : అచ్చంపేట మండల పరిధిలోని తాళ్ళచెరువు గ్రామానికి చెందిన ఓ గర్భిణీని ఆశా కార్యకర్త రాణి క్షేమంగా సత్తెనపల్లి ప్రభుత్వ హాస్ప టల్‌కి తరలించారు. తుఫాను ప్రభావం ఈదురు గాలులో వీచటం వర్షం రావడంతో ప్రతిఒక్కరు ఇంటికే పరిమితమయ్యారు. తమ గ్రామంలో గర్భిణీ నొప్పులు పడటంతో 108 సాయంతో తనకు తోడుగా హాస్పటల్‌కి వెళ్లి హాస్పటల్లో జాయిన్ చేసి జాగ్రత్తలు చెప్పి వచ్చినట్లు ఆమె తెలిపారు.

పోగొట్టుకున్న పురుగు మందుల పెట్టె రైతుకు అందజేత

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : ప్రకాశం జిల్లా, దొనకొండ మండలం, తెల్లచెరువు గ్రామానికి చెందిన యువ రైతు పత్తి ఆంజనేయులు ఈ నెల 28న లాలా పేటలోని ఒక పురుగుమందుల షాపులో మందులు కొనుగోలు చేసి, వేరే పని నిమిత్తం ఆటోలో బ్రాడీపేటకు వెళ్లారు. సుమారు రూ.40 వేల విలువైన పురుగు మందుల పెట్టెను ఆటోలో మరచిపోయారు. ఆటో జాడ కనిపెట్టలేక నిస్సహాయుడైన బాధితుడు అరండల్‌పేట పోలీస్‌లను ఆశ్రయించి ఫిర్యాదు చేయగా సీఐ ఆరోగ్య రాజు నేతృత్వంలో పోలీసులు తక్షణం చర్యలు చేపట్టి, సీసీ కెమెరాల దృశ్యాల ఆధారంగా ఆటోను గుర్తించి, పోగొట్టుకున్న పెట్టెను యువ రైతుకు సురక్షితంగా అప్పగించారు. పోలీసుల సత్వర స్పందనకు హర్షం వ్యక్తం చేస్తూ, పోలీస్ వారికి యువ రైతు కృతజ్ఞతలు తెలిపారు.

వైరల్ ఫీవర్‌పై సర్వే

విశాలాంధ్ర-పెదకూరపాడు : వైరల్ ఫీవర్‌పై సీహెచ్‌ఓ అనుపమ పెదకూరపాడు 3 సెంటర్ వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో బుధవారం జ్వరాల సర్వే చేపట్టారు. ఇంటింటికి వెళ్లి వైద్య పరీక్షలు నిర్వహించారు. తుఫాను కారణంగా వర్షాలు కురుస్తున్నాయని ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్త వహించాలన్నారు. కార్యక్రమంలో ఏఎన్ఎం అనూష కుమారి, ఆశా కార్యకర్తలు పరిశుద్ధ సుఫియా, స్వప్న, ఆశ పాల్గొన్నారు.

తుఫాన్ ప్రభావిత ప్రాంతాలపై ఎమ్మెల్యే గల్లా సమీక్ష

- పునరావాస కేంద్రాల్లో సౌకర్యాలపై అధికారులతో సమన్వయం

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలోని అన్ని డివిజన్ల నుంచి తుఫాన్ ప్రభావిత పరిస్థితులు, పునరావాస కేంద్రాల్లో ప్రజలకు అందుతున్న సౌకర్యాల వివరాలను ఎమ్మెల్యే గళ్ళా మాధవి సమీక్షించారు. అధికారులు, ఎన్డీయే కూటమి నేతలతో సమన్వయం చేస్తూ తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మంగళవారం రాత్రి నుంచి గుంటూరు పశ్చిమ నియోజకవర్గ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్‌లైన్ ద్వారా వచ్చిన ప్రతి ఫిర్యాదును స్వయంగా పర్యవేక్షిస్తూ, తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు గళ్ళా మాధవి ఆదేశాలు జారీ చేశారు. విరిగిన చెట్ల తొలగింపు, విద్యుత్ లోపాల సవరణ, పునరుద్ధరణ పనులు వేగవంతంగా చేపట్టాలని విద్యుత్ శాఖ అధికారులకు ఆమె సూచించారు. విద్యుత్ సరఫరా నిలిచిన డివిజన్లలో యుద్ధప్రాతిపదికన పనులు కొనసాగించి, ప్రజలు ఇబ్బందులు పడకుండా 24 గంటలూ అప్రమత్తంగా ఉండాలని ఆమె ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశాలతో గుంటూరు మిర్చి యార్డు, స్థంబాల గరువు పుల్లయ్య మున్సిపల్ హైస్కూల్, చిన్మయ హైస్కూల్‌లలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలను అధికారులు, ఎన్డీయే కూటమి నేతలు పర్యవేక్షించారు. కేంద్రాల్లో భోజనం, నీరు, ఆరోగ్య సేవలు, ఇతర వసతులను పరిశీలించి ప్రజలతో మాట్లాడారు. తుఫాన్ ప్రభావంతో కృష్ణానగర్ రైతు బజార్‌లో నీరు నిలిచిపోయిన విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే వెంటనే అధికారులను సంప్రదించి, డస్ట్ వేయించి ప్రజల ఇబ్బందులను నివారించారు. అలాగే పీకలవాగు కట్ట ప్రాంతంలో నివసిస్తున్న కుటుంబాలకు పునరావాసం కల్పించి, సచివాలయంలో ఏర్పాటు చేసిన కేంద్రంలో 67 మందికి భోజనం, త్రాగునీరు, వైద్య వసతులు అందేలా చర్యలు చేపట్టారు.

మాచర్లను ముంచెత్తిన వాన

- పలు గ్రామాలకు రాకపోకలు కట్

విశాలాంధ్ర-మాచర్ల : మొంథా తుఫాను తీవ్ర రూపం దాల్చడంతో మాచర్లలో ఎడతెరిపిలేని వర్షం కురిసింది. దీంతో పట్టణంలోని పలు వార్డులు జలమయమయ్యాయి. గతంలో ఎన్నడు లేని విధంగా చంద్రవంక పొంగిపొరటంతో నీలిమా థియేటర్ పాతం, పాత మాచర్ల, శివలింగాపురం కాలనీలు నీటమునిగాయి. పై ఎత్తు నుంచి వర్షపు నీరు భారీగా తరలిరావడంతో పట్టణంలోని 13, 15వ వార్డు, రైల్వే రోడ్డులో సుమారు మూడు అడుగుల మేర వర్షపు నీరు పారింది. ఎడతెరిపిలేని వర్షం కురవడంతో చెన్నకేశవ స్వామి టెంపుల్ ప్రాంతంలోని చంద్రవంక లో లెవెల్ చాప్టాపై భారీగా వరద నీరు ప్రవహించి లింగాపురం, జమ్మలమడక, తుమ్మురు కోట గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. మండలంలోని కొత్తపల్లి గ్రామం శివారులో వాగు పొంగిపొరటంతో కొప్పునూరు, చింతలతండా, నాగార్జునసాగర్ గ్రామాలకు వెళ్లే వాహనాలు నిలిచి పోయాయి. ఈఏడాది అధికంగా వర్షాలు కురటంతో అంతంతమాత్రంగా ఉన్నప్రత్తి, మిర్చి పంటలు మొంథా తుఫాను తాకిడికి పంట పొలాల్లో భారీగా నీరు పారి రైతులకు నష్టాన్ని చేకూర్చింది. మొంథా తుఫానును ఎదుర్కొనేందుకు ప్రభుత్వ ఉన్నతాధికారుల ముందస్తు హెచ్చరికతో కట్టుదిట్టమైన చర్యలు చేపట్టినా పంట నష్టం తప్పడం లేదు. అధికారులతో పాటు మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మారెడ్డి ఉదయం 7 గంటల నుంచి పలు ప్రాంతాలను పరిశీలించి ధైర్యం చెప్పారు. పట్టణంలోని తహశీల్దార్ బి.కిరణ్ కుమార్ తన సిబ్బందితో కలిసి ప్రాంతాలలో పర్యటించారు. వర్షం ధాటికి ఇబ్బందికర సమస్యలు ఎదురైతే కంట్రోల్ పాయింట్‌కు సమాచారం అందించాలని ఆయన కోరారు.

పొంగిపొర్లుతున్న పోలేపల్లి వాగు

విశాలాంధ్ర-దుర్గి : మొంథా తుఫాను ప్రభావంతో రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పోలేపల్లి వాగు బుధవారం పొంగి పొర్లుతూ రాకపోకలకు అంతరాయం కలిగింది. దీంతో సమాచారం అందుకున్న ఎంపీడీఓ సుగుణ, ఇన్‌చార్జ్ డిప్యూటీ ఎంపీడీఓ రాజు వాగు వద్దకు చేరుకుని నీటి ప్రవాహం తీవ్రతను గుర్తించారు. వాగు ఉధృతి తగ్గేవరకు ప్రజలు రాకపోకలు చేయరాదని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. వారి వెంట పంచాయతీ కార్యదర్శులు స్వర్ణ ఏడుకొండలరావు, వై.వెంకటేష్, వీఆర్వో ఎస్.కోటేశ్వరరావు, గ్రామస్తులు ఉన్నారు.

పొంగి పొర్లిన వాగులు.. వంకలు

- నీట మునిగిన పంట పొలాలు

విశాలాంధ్ర-పెదకూరపాడు:మొంథా తుఫాన్ ప్రభావం కారణంగా బుధవారం నియోజక వర్గ పరిధిలోని పెదకూరపాడు, బెల్లంకొండ, క్రోసూరు, అచ్చంపేట, అమరావతి మండల పరిసర ప్రాంతాల్లో పంట పొలాలు నీటమునిగాయి. వాగులు, వంకలు నీట మునిగాయి. నివాస స్థలాల్లోకి, వీధుల్లోకి వర్షపు నీరు చేరుకుంది. పెదమద్దూరు, మల్లాది పరిసర ప్రాంతాల్లో పునరావస కేంద్రాలు ఏర్పాటు చేశారు. వాగుల వద్ద వీఆర్వోలు, వీఆర్ఏలు, పంచాయతీ సిబ్బంది కాపలాలు ఏర్పాటు చేసి రాకపోకలను ఎక్కడికి అక్కడ కట్టడి చేశారు. అమరావతి మండలంలో పెదముద్దూరు వద్ద వాగు పొంగిపొర్లింది. పల్లపు ప్రాంతాల్లో వర్షపు నీరు నిలిచిపోయింది. నదీ పరివాహక ప్రాంత ప్రజలు భయంగుప్పిట్లో ఉండిపోయారు. పెదకూరపాడు మండలంలో పేరమ్మ వాగు, కంభంపాడు వాగు, ఏస్ వద్ద వాగు, తాళ్లూరు వద్ద వాగు, పరస పెట్రోల్ బంక్ వద్ద వాగు పొంగిపొర్లింది. వాగులు వంకలను ఆయా మండల తహశీల్దారు, పోలీస్ సిబ్బంది పరిశీలించి పర్యవేక్షించారు. ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ఎప్పటికప్పుడు నియోజక వర్గంలో లోతట్టు ప్రాంత ప్రజల వివరాలను వారి స్థితిగతులను అందిస్తున్న పునరావాస కేంద్రాల పరిశీలనలను అధికారులతో అడిగి తెలుసుకున్నారు.

రైతులకు నష్టపరిహారం అందించేలా చర్యలు

- మంగళగిరి మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్

విశాలాంధ్ర-మంగళగిరి : మొంథా తుఫాన్ వల్ల కురిసిన అకాల వర్షాలు రైతులపై తీవ్ర ప్రభావం చూపాయి. మంగళగిరి నియోజకవర్గ పరిధిలో పంట పొలాలు ముంపుకు గురై నష్టం వాటిల్లింది. రైతుల సమస్యలు తెలుసుకోవడం కోసం మంగళగిరి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్ బుధవారం పెదవడ్లపూడి గ్రామంలో పంటల పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ వర్షాల వల్ల పలు ప్రాంతాల్లో వరి, అరటి, మినుము, క్యాలీఫ్లవర్ వంటి పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. స్థానిక వ్యవసాయ విభాగం అధికారులకు వెంటనే పంట నష్టం వివరాలను సేకరించాలని సూచించారు. వర్షాల కారణంగా నష్టపోయిన ప్రతి రైతుల పక్షాన నిలబడి సహాయం అందించేలా కృషి చేస్తామని ఆయన తెలిపారు. ఈ సందర్భంలో మంగళగిరి మండల వ్యవసాయ అధికారి శైలజా రాణి, జిల్లా సీనియర్ నాయకులు మాదల రమేష్ బాబు, యోమినేని సుధాకర్, జాలాది సందీప్, జవ్వాది హనుమంత రావు, రైతులు పాల్గొన్నారు.

పొలాలను పరిశీలించిన జంగాల వెంకటేష్

విశాలాంధ్ర-తాడేపల్లి : ఐటీ అండ్ ఎలక్ట్రానిక్స్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో మంగళగిరి నియోజకవర్గ పరిధిలోనిఉండవల్లిలో మొంథా తుఫాను కారణంగా భారీ వర్షా లకు ఈదురు గాలుకు వృక్షాలు, పంటలు నీటి మునిగాయి. దీంతో సమాచారం అందుకున్న గుం టూరు పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షులు జంగాల వెంకటేష్ అక్కడికి చేరుకుని జేసీబీ సహాయంతో పొలాల్లో నిలిచిన నీటిని కొండవీటి వాగులోకి పంపడం జరిగింది. గుంటూరు పార్లమెంట్ తెలుగు రైతు అధ్యక్షులు కళ్ళం రాజశేఖర్ రెడ్డి, ఉండవల్లి గ్రామ ఉపాధ్యక్షుడు సనక బుచ్చిబాబు, కోసన రెడ్డి రమేష్, రైతు శివుడు, బొబ్బా రవితేజ తదితరులు పాల్గొన్నారు.

తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో టీడీపీ పర్యటన

విశాలాంధ్ర-తాడేపల్లి : మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో తాడేపల్లి పట్టణ టీడీపీ నాయకులు బుధ వారం తుఫాన్ ముంపు ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించి సహాయ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. డోలాస్ నగర్, ప్రకాష్ నగర్, నులకపేట, రాయల్ పబ్లిక్ స్కూల్, ముగ్గురోడ్డు, సీతానగరం ప్రాంతాల్లోని ప్రజల వద్దకు స్వయంగా వెళ్లి వారి యోగక్షేమా లను అడిగి తెలుసుకున్నారు. ముంపు బాధితులకు ధైర్యం చెప్పారు. డోలాస్‌నగర్, ప్రకాష్ నగర్, నూలకపేటలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలను పరిశీలించి భోజన, వసతి సదుపాయాలు, బాధితుల బాగోగులు గురించి అడిగి తెలుసుకున్నారు. పునరావాస కేంద్రాలలో బాధితులకు ఎటువంటి అసౌక ర్యాలు కలగకుండా చూడాలని అధికారులను కోరారు. ఈ సందర్భంగా నియోజక వర్గ పరిశీలకులు ముమ్మిడి సత్యనారాయణ, తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావులు మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ తుఫాన్ ముంపు బాధితులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రజలు ఎవరు భయపడవలసిన అవసరం లేదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం తుఫాను నేపథ్యంలో అత్యంత అప్రమత్తంగా ఉందని, ఆస్తి, ప్రాణ నష్టం లేకుండా చర్యలు తీసుకున్నారని వెల్లడించారు. పట్టణ ప్రధాన కార్యదర్శి దారా దాసు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వరద బాధితులకు సీపీఐ నేతలు పరామర్శ

విశాలాంధ్ర-వినుకొండ: గత మూడు రోజు లుగా కురిసిన మొంథా తుఫాను వల్ల వినుకొండ మండలం విఠంరాజుపల్లి పంచాయతీ వయ్యకంటి శివప్రసాద్ ఎస్టీ కాలనీలో తుఫాను కారణంగా కాలనీలో, ఇళ్లల్లో నడుము లోతు వర్షపు నీరు వచ్చి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న కాలనీ వారి సమస్యలను తెలుసుకోవటానికి సీపీఐ పార్టీ నియోజకవర్గ సమితి నాయకులు కాలనీలో వెళ్లి నివాసం ఉంటున్న పేద ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సీపీఐ పార్టీ వినుకొండ నియోజకవర్గ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు మాట్లాడుతూ మొంథా తుఫాన్ వల్ల కాలనీలోకి వర్షపు నీరు నడుము లోతు వచ్చి ఇంట్లో ఉన్నటువంటి వంట సరుకులు, బియ్యం, కందిపప్పు, నూనె తోపాటు, కట్టు బట్టలు, వంట సామాగ్రి, అంతా కూడా వర్షపు నీళ్లలో కొట్టకపోయి ఇళ్లల్లో ఉంటానికి కూడా వీలు లేకుండా వారంతా అప్పటికప్పుడు ఇల్లు వదిలి సురక్షిత ప్రాంతాలకు పరుగులు తీయడంతో ప్రాణాలతో బయటపడగలిగామన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి వెంటనే వీరిని నాదుకొని, వీరికి మౌలిక వసతులు, ఆహార సదుపాయాలు కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులు కొండ్రముట్ల సుభాని, రాయబారం వందనం, కొప్పరపు మల్లికార్జున, దారివేముల మరియబాబు, బూదాల మనోహర్, వైకంటి శివప్రసాద్ కాలనీ వాసులు సి. హెచ్. నాగరాజు, ఆదయ్య, ఆనందరావు, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్ పర్యవేక్షణ

విశాలాంధ్ర-తెనాలి : మొంథా తుఫానుతో పట్టణంలోని పలు ప్రాంతాలలో పెద్ద వృక్షాలు, కరెంటు స్తంబాలు పడిపోవడంతో పట్టణ ప్రజలు పలు ఇబ్బందులకు గురయ్యారు. ఈ నేపథ్యంలో బుధవారం తెనాలి మున్సిపల్ కమిషనర్ రామ అప్పలనాయుడు పట్టణంలోని తుఫానుకు దెబ్బతిన్న ప్రాంతాలలో పర్యటించి అక్కడి పరిస్థితులను పర్యవేక్షించారు. .

కాచి చల్లార్చిన నీటిని తాగండి: డా॥ ప్రియాంక

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : తుఫాన్ తర్వాత కూడా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెనాలి పుర పాలక సంఘ పరిధిలోని నందుల పేట పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిణి డాక్టర్ వేముల ప్రియాంక తెలి పారు. కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగాలని, వేడి వేడి ఆహార పదార్థాలు మాత్రమే భుజించాలని, ఇంటి పరిసర ప్రాంతాల్లో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలన్నారు. ఎవరైనా అస్వస్థకు గురైతే వెంటనే ఆరోగ్య సిబ్బందికి తెలియజేయా లని లేదా పట్టణ ఆరోగ్య కేంద్రానికి వచ్చిన చికిత్స ఉచితంగా పొందవచ్చని చెప్పారు. ముఖ్యంగా చిన్నారులు, గర్భిణీ స్త్రీలు అప్రమత్తంగా ఉండాలన్నారు. స్టాఫ్ నర్స్ సునీత, అరుణ, తెనాలి పట్టణ మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీకంఠ ఉమాకాంత్, ఆరోగ్యవిస్తరణాధికారి అందె బాలచంద్రమౌళి, పాల్గొన్నారు.

భారీ వర్షాలతో నరసరావుపేట జలమయం

- సహాయక చర్యలు చేపడుతున్న అధికారులు

విశాలాంధ్ర బ్యూరో-పల్నాడు జిల్లా: తుఫాన్ ప్రభావంతో మంగళవారం రాత్రి నుండి నరసరావుపేట పరిసర ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాలతో వాగులు పొంగి ప్రవహించాయి. దీంతో నరసరావుపేట పట్టణంలోని పలు వార్డుల్లో వరద నీరు ఇళ్లలోకి చేరటంతో ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు. జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు ఆధ్వర్యంలో అధికారులు వార్డుల్లో పర్యటించి యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలను చేపట్టారు. పట్టణ పరిధిలోని సత్తనపల్లి రోడ్డులోని చంద్రబాబు నాయుడు కాలనీ వద్ద ఉన్న వాగు పొంగి చంద్రబాబు నాయుడు కాలనీలో 10 లైన్లు బరంపేటలోని నాలుగు లైన్లు మరియు డాక్టర్ కోడెల స్టేడియం నీట మునిగాయి. పట్టణ పరిధిలోని కోటప్పకొండ రోడ్డు, గుంటూరు రోడ్డు పరిధిలో ఆర్ అండ్ బి రోడ్డుపై వరద ప్రవాహం చేరటంతో వాహనాలు రాకపోకలు నిలిచిపోయాయి. రావిపాడు రోడ్డు, పల్నాడు రోడ్డు ప్రాంతాల్లో చెట్లు విరిగిపడి, విద్యుత్ స్తంభాలు కూలిపోయాయి. వరద ముప్పు ప్రాంతాల్లో ఆహార పదార్థాలు, సహాయక చర్యలు ముమ్మరం చేయాలని ఆయన కోరారు.

వర్షాలకు దెబ్బతిన్న పంట పొలాల పరిశీలన

విశాలాంధ్ర- తెనాలి : మొంథా తుఫాను వలన కురిసిన వర్షాల కారణంగా తెనాలి మండల పరిధిలోని తెనాలి అర్బన్, అంగలకుదురు గ్రామాలలో దెబ్బతిన్న పంట పొలాలను బుధవారం తెనాలి సహాయ వ్యవసాయ సంచాలకులు ఆర్.విజయబాబు, మండల వ్యవసాయ అధికారి కె.సుధీర్‌బాబు పరిశీలించారు. వర్షాల వలన దెబ్బతిన్న పంట పొలాల పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ, వర్షాల వలన పంట పొలాల్లో వరి పైరు నేలకు వాలిపోయినదని, రైతులు వర్షం తగ్గగానే వెంటనే పొలంలో నుండి నీటిని బయటకు తీసివేయాలని తెలియజేశారు. వరి పైరు పొట్టదశ మరియు పాలుపోసుకునే దశలో వుందని, ప్రాథమిక అంచనా వేకరకు తెనాలి మండలంలోని అన్ని గ్రామాల నందు సుమారు 2752 హెక్టార్లలో దెబ్బతిన్న స్థితిలో వుందని అంచనా వేశారు. ఈ కార్యక్రమంలో మండల విస్తరణాధికారి పి. మురళి, మండల వ్యవసాయ విస్తరణాధికారి సిహెచ్ మహాలక్ష్మి, వివిఎ ఆళ్ళీ, శివ సత్యం బాబు, ఈదర బాబు, వెలగపూడి శ్రీహర్ష, రైతులు పాల్గొన్నారు. అదేవిధంగా తెనాలి రూరల్ మండలం కంచర్లపాలెం, తేలప్రోలు, నందివెలు మరియు తదితర గ్రామాలలో మండల ప్రెసిడెంట్ కడియాల నందకిషోర్ ఆధ్వర్యంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు కఠారి వాసుదేవనాయుడు, జిసి మోర్చా మండల అధ్యక్షుడు యం వీరయ్యలతో కలసి పర్యటించి దెబ్బతిన్న వరి పంట పొలాలను పరిశీలించారు. పంట నష్టం గురించి క్షేత్రస్థాయిలో రైతులతో మాట్లాడగా, ఇప్పటి వరకు ఒక్క ఎకరాకు సుమారు రూ. 35వేల రూపాయలు ఖర్చు చేశామని, ఒరిగిన పంట పొలాలు పాలు పోసుకునే దశలో వుందని రైతులు ఆవేదనతో తెలియజేశారు.

తుఫాన్ బాధితులకు నిత్యావసరాలు అందజేత

విశాలాంధ్ర- గుంటూరు వైద్యం : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ మార్గదర్శకత్వంలో ఆ నియోజకవర్గంలోని వడ్డీముక్కల గ్రామంలో డీసీఎంఎస్ చైర్మన్ వడ్లాణం హరిబాబు బుధవారం పర్యటించారు. తన స్వంత గ్రామమైన వడ్డీముక్కల గ్రామంలోని ఇంటింటికి తిరిగి తుఫాను వల్ల ఇబ్బందులు పడుతున్న వారిని పరామర్శించి ధైర్యాన్ని నింపారు. అనంతరం తన వంతు బాధ్య తగా 100 కుటుంబాలకు నిత్యావసర సరుకులైన బియ్యం, కందిపప్పు, ఐదు రకాల కూరగా యలు అందజేసి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. జనసేన పార్టీ నాయకులు యన్నం నాయుడు, షేక్ సుభాని, టిడిపి నాయకులు తోట రామకృష్ణ, బిజెపి పొన్నూరు మండల అధ్య క్షులు వడ్లాణం ఉదయ్, వడ్లాణం రాంబాబు, తన్నీరు సాంబశివరావు, స్టాలిన్, అశోక్, పతేళ్ల మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.

రైతులను కాపాడండి : మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి

విశాలాంధ్ర-గురజాల: రాష్ట్రంలో పెను తుఫాను రావడం వల్ల పొలాల్లో విపరీ తంగా నీరు చేరింది. తుఫాను తగ్గిన తర్వాత నాయకులు, అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి వరద నష్టం వేయాలని మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి అన్నారు. కూటమి ప్రభుత్వం పంట పొలాలను పరిశీలించి రైతులను కాపాడా లని ఆయన కోరారు. బుధవారం గురజాల మండలం చర్లగుడిపాడు గ్రామ ంలో వరద నీట మునిగిన పంట పొలాలను పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి మాజీ ఎమ్మెల్యే పరిశీలించారు. మహేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే స్పందించి తుఫాన్ కారణంగా నీటి మునిగిన పొలాలను అధికారులు పరిశీలించి రైతులకు తగిన సాయం అందించి ఉపశమనం కలిగేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈయన వెంట పార్టీ రాష్ట్ర కార్యదర్శి యెనుముల మురళీధర్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్ కొమ్మినేని వెంకటేశ్వర్లు, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ కలకండ ఆంధ్రయ్య, మాజీ ఎంపీపీ కొమ్మినేని నారాయణమ్మ బుజ్జి, మాజీ అధ్యక్షుడు సిద్దాదపు గాంధీ యాదవ్, పట్టణ అధ్యక్షుడు కే. అన్నారావు, మన్నెం ప్రసాద్ రావు, జక్కా సత్యం తదితరులు పాల్గొన్నారు.

తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో చీఫ్ విప్ జీవీ పర్యాటన

విశాలాంధ్ర-వినుకొండ: మొంథా తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు విస్తృతంగా పర్యటించారు. పునరావాస కేంద్రాలు, లోతట్టు ప్రాంతాలు, కాలనీల్లో పర్యటించి బాధితులకు అందుతున్న సహాయ కార్యక్రమాలను ఆయన స్వయంగా పర్యవేక్షించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తీసుకోవాల్సిన చర్యలు, ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు. పునరావాస కేంద్రంలో ఆహారం, తాగునీరు, మందులు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం అండగా ఉంటుందని బాధితులకు ధైర్యం చెప్పారు.

మొంథాను సమర్థంగా ఎదుర్కొంటాం: చీఫ్ విప్ జీవీ... మొంథా తుఫాన్‌ను సమర్థంగా ఎదుర్కొనేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. తుఫాను రాష్ట్రంలో అనేక ఇబ్బందులు సృష్టించిందని, ప్రభుత్వం ఎంతో అప్రమత్తంగా ఉండటంతో ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా నివారించగలిగామన్నారు. సీఎం చంద్రబాబుతో పాటు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్ సచివాలయంలోనే ఉండి ప్రత్యక్షంగా పర్య వేక్షిస్తున్నారన్నారు. ఆర్టీజీ సెంటర్‌కు వచ్చిన సమాచారాన్ని విశ్లేషించి రియల్ టైమ్‌లో సమస్యల పరిష్కారానికి సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారన్నారు. ముందస్తు చర్యలు చేపట్టడం వల్లే ప్రాణ, ఆస్తినష్టం జరగకుండా నివారించగలిగామన్నారు. ప్రజాప్రతినిధులతో పాటు అన్నిశాఖల అధికారులు క్షేత్రస్థాయిలో ఉండి ప్రజలకు భరోసా ఇచ్చేలా పనిచేస్తున్నామని చెప్పారు. రోడ్లపై కూలిన వృక్షాలను కూడా తొలగించడం జరుగుతుందన్నారు. త్వరితగతిన సమస్యలను పరిష్కరించి సాధారణ స్థితికి తెచ్చేలా అధికార యంత్రాంగం మొత్తం కష్టపడి పనిచేస్తుందన్నారు.

అన్నదాతలకు అండగా ఉంటాం: జీవీ తుపాను ప్రభావంతో పలుచోట్ల గుడిసెలు, మట్టిమిద్దెలు కూలిపోయాయని, వారందరిని ఎన్డీఏ ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. నష్టపోయిన వారం దరికీ పక్కా ఇళ్లు మంజూరు చేసి భవిష్యత్తులో వారంతా సంతోషంగా ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు. తుపాను కారణంగా రైతులు కూడా నష్టపోయారని, వరి, మొక్కజొన్న, మిర్చి, పత్తి, పొగాకు, కంది సాగుచేసిన రైతులు నష్టపోయారని, వారిని కూడా ప్రభుత్వం ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. శివశక్తి ఫౌండేషన్ ద్వారా 200 కుటుంబాలకు దుస్తులు, దుప్పట్లు పంపిణీ చేయడంతో పాటు ఆ కుటుంబాలను అన్ని రకాలుగా ఆదుకుంటామని చెప్పారు. డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు,నాయకులు,అధికారులు పాల్గొన్నారు.

కొండవీటి వాగును పరిశీలించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-తాడికొండ: స్థానిక శాసనసభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ బుధవారం లాం గ్రామ కొండవీటి వాగును పరిశీలించారు. తుఫాన్ కారణంగా వరద ఉధృతి ఎలా ఉంది పంటలు ఏమైనా దెబ్బతిన్నాయా ప్రయాణికులు అసౌకర్యానికి గురవుతున్నారా అనే విషయాలను అధికారుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. శాసనసభ్యులు వచ్చిన సందర్భంలో అదుగున్నర మేర నీటి ప్రవాహం ఉంది. అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఏదైనా ఘటనలు జరిగితే తమకు సమాచారం అందించా లని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. అలాగే నేడు 64.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. గరికపాడు, పాములపాడు, కంతేరు వాగులు పొంగిపొర్లటంతో ప్రయాణికులు అసౌకర్యానికి గురయ్యారు.

మహారాజశ్రీ గుంటూరు 4వ అదనపు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
ఒ.యస్.నెం.90/2025 & ఐ.ఎ.నెం.1/2025
విధీన:
షేక్ అన్వర్ భాషా. ...వాది (పిటీషనరు)
మరియు
ఆలూరి ధావళ్య. ...ప్రతివాది (రెస్పాండెంటు)
నోటీసు టు,
ఆలూరి ధావళ్య, తండ్రి.లేటు కోటేశ్వరరావు, నివాసం,డోర్ నెం.2-15-7,మెయిన్ రోడ్డు, శ్యామల నగర్ 9వలైను, గుంటూరు -522004
పై నెంబరు దావా నెం.90/2025లో ప్రతివాది మరియు ఐ.ఎ.నెం.1/2025 ఇన్ ఒ.యస్.నెం.90/2025 పిటీషనులో రెస్పాండెంటు/ప్రతివాది అయిన మీకు పై కోర్టు వారి నుండి ఎన్ని సార్లు సమన్సు/నోటీసులు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు సమన్సు/నోటీసులు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది.24-11-2025కి వాయిదా వేసినారు. కావున వాయిదా రోజు ఉ.గం.10-30ని.లకు పై కోర్టు వారి యెదుట మీరు స్వయంగా కాని లేదా మీ తరపు న్యాయవాది ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)
వాయిదా తేది:24-11-2025
B.బాలాజీ చక్రవర్తి, D.పున్నారావు, B.నాగరాజు, వాది(పిటీషనరు) తరపు అడ్వకేట్స్, గుంటూరు.

CHANGE OF NAME
I, BAYIKATTALA RAMYA SREE, D/o. BAYIKATTALA PANDU RANGAIAH (Old Name), Resident of Door No: 16-32-45, Mallaiah Lingam Nagar, 3rd Lane, Old Guntur, Guntur, Guntur District - 522001, Andhra Pradesh, have changed my name from BAYIKATTALA RAMYA SREE, D/o.BAYIKATTALA PANDU RANGAIAH (Old Name) to SANE RAMYA SREE, D/o. SANE RANGAIAH (New Name). Hereafter my name is known as SANE RAMYA SREE, D/o. SANE RANGAIAH (New Name).

CHANGE OF NAME
I, RADHIKA MUNIRAJ (Old Name) W/o Venkata Chalapathi Resident of Flat 703, Prime Hill Crest, Vaddes waram (v), Mangalagiri, Guntur Dist., 522502. A.P. (and) Flat 206, 2nd Floor, LV Homes, Kolanukonda, Guntur Dist., A.P. 522 501. I have Changed my Name as RATHIGA MUNIRAJ (New Name) W/o Venkata Chalapathi. Hereafter my Name is known as RATHIGA MUNIRAJ (New Name) W/o Venkata Chalapathi.

వరద బాధితులకు ఎమ్మెల్యే అరవింద్ బాబు పరామర్శ

విశాలాంధ్ర-నరసరావుపేట: మొంథా తుఫాను ప్రభా వంతో నరసరావుపేట పట్టణంలోని లోతట్టు ప్రాంతాలు జలమయమ య్యాయి. వాగులు, వంకలు పొంగిపొర్లడంతో రహదారుల పై, నివాస ప్రాంతాల్లోకి వరద నీరు చేరింది. ఈదురు గాలులకు చెట్లు విరిగిపడి రాకపోకలకు తీవ్ర అంతరా యం ఏర్పడింది. ఇండ్లలోకి నీరు చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అధికారులను అప్రమ త్తం చేస్తూ సమ స్యల పరిష్కారానికి కృషి చేశారు. మంగళ వారం రాత్రి 12 గంటల వరకు పర్యటించిన ఎమ్మెల్యే, బుధవారం తెల్లవారుజాము 3 గంటల నుంచి మళ్లీ ప్రభావిత ప్రాం తాల్లో స్వయంగా తిరిగారు. పట్టణంలోని సత్తెనపల్లి రోడ్డులో చంద్రబాబు నాయుడు కాలనీ వద్ద డ్రైనేజీ కాలువ పొంగిపొర్లింది. గుంటూరు రోడ్డు స్వర్గపురి వద్ద కూడా డ్రైనేజీ కాలువ పొంగి రహదారులపై నీటి ప్రవాహం చేరింది. లోతట్టు ప్రాంతమైన బీసీ కాలనీలో నివాస ప్రాంతాల్లోకి వరద నీరు చేరి ప్రజలు ఆందోళనకు గురయ్యారు. ఈ ప్రాంతాలన్నింటినీ ఎమ్మెల్యే స్వయంగా పర్యటించి, సమస్యలను అధికారులతో కలిసి పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టారు. బీసీ కాలనీ వద్ద, రావిపాడు రోడ్డులో ఈదురుగాలులకు చెట్లు విరిగిపడటంతో రాక పోకలు నిలిచిపోయాయి. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే, మున్సిపల్ కమిషనర్ జస్వంత్ రావు సహకారంతో విరిగిపడిన చెట్లను తొలగించి రవాణాను సాఫీగా చేశారు.

అమరావతిలో లోతట్టు ప్రాంతాలు జలమయం

విశాలాంధ్ర-అమరావతి: గత రెండు రోజుల నుంచి బంగా ళాఖాతంలో ఏర్పడిన మొంథా తుఫాను కారణంగా అమరా వతి పరిసర లోతట్టు ప్రాంతాలు జలమయవ్వడంతో మండల కేంద్రమైన అమరావతిలో మండలపరిధిలోని మల్లాది గ్రామ లలో కలెక్టర్ ఆదేశాలు మేరకు స్థానిక తహశీల్దార్ దాని యేలు ఆధ్వర్యంలో పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి పల్లె ప్రాంతాల్లో నివసిస్తున్న ఇండ్లలోకి నీరు చేరడంతో వారిని పునరావాస కేంద్రాలకు తరలించి సకాలంలో ఆహా రాన్ని అందిస్తున్నారు. అమరావతి నుంచి క్రోసూరు, అమరా వతి నుంచి సత్తెనపల్లి, గుంటూరు, అమ రావతి నుంచి మంగళగిరి, విజయవాడ వెళ్లే రహదారిలో ఉన్న చప్టాలు పొంగిపొర్లటంతో ఎక్కడికక్కడ ఆర్టీసీ బస్సులు నిలిపివేశారు.

చిలకలూరి పేటలో నీట మునిగిన కాలనీలు

● పలు ప్రాంతాల్లో కలెక్టర్ పర్యటన

విశాలాంధ్ర-చిలకలూరిపేట : మొంథా తుఫాను చిలక లూరిపేటలో తన ప్రతాపాన్ని చూపించింది. మంగళవారం సాయంత్రం వరకు చిరుజల్లులతో కొనసాగిన వాతా వరణం అర్ధరాత్రి సమయానికి పూర్తిగా మారిపోయింది. భీకరగాలులు, భారీ వర్షంతో చిలకలూరిపేట చిగురుటా కుల వణికింది. పట్టణం, గ్రామాల్లో లోతట్టు ప్రాంతాలు జలమయ్యాయి. జిల్లాలో అత్యధికంగా రికార్డు స్థాయిలో చిలకలూరిపేటలో 209.4 మిల్లీమీటర్ల వర్ష పాతం నమోదుకావడం పరిస్థితి తీవ్రతకు అద్దం పట్టింది. ఇదే సమయానికి నియోజకవర్గంలోని నాదెండ్ల మండలంలో 162.4 మిల్లీమీటర్లు, యడ్లపాడు మండలంలో 154.8 మిల్లీ మీటర్లు వర్షపాతం నమోదైంది. తుఫాను ప్రభా వంతో జనజీవనం స్థంభించింది. గ్రామాల నుంచి రాక పోకలు స్థంభించాయి. పట్టణంలో సంజీవనగర్ కాలనీ ఇళ్ల మధ్యకు నీరు చేరింది. పలు ఇళ్లలోకి నీరు చేరడంతో అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో మున్సిపల్ సిబ్బంది సంజీవనగర్కు చేరుకొని సమీపంలోని సుగాలీ కాలనీలో ఏర్పాటు చేసి పునరావాస కేంద్రానికి తరలించే ప్రయత్నం చేశారు. పురుషోత్తమపట్నంరోడ్డు, శాంతినగర్ కాలనీ, జిడ్డు కాలనీ, వీరముష్టికాలనీ,కోండ్రుపాడు, పోలిరెడ్డిపాలెం లో భారీగా వర్షపు నీరు నిలిచింది. బాలాజీ సెంటర్ లోని పాత కలప దుకాణాల్లోకి వర్షపు నీరు నిలిచింది. చిలకలూరిపేట మండలం పసుమర్రు గ్రామం ఎస్టీ కాలనీ పూర్తిగా నీట మునిగింది.

ఇదిలా ఉండగా పల్నాడు జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా బుధవారం నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో పర్యటిం చారు. సహాయక చర్యలను ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావుతో కలసి పర్యవేక్షించారు. సుగాలీకాలనీలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రానికి చేరుకొని ప్రజలతో మాట్లాడారు. యడ్లపాడు మండలం తిమ్మాపురం వద్ద బైపాస్ రోడ్డు కింద అండర్పాస్లో నీరు నిలవడంతో గుంటూరు వైపు ట్రాఫిక్ను వేరే మార్గాలకు మళ్లించాల్సి వచ్చింది. రైతులకు ఇబ్బంది కలగకుండా నీటి తొడి రాకపోకలను పునరుద్దరించాలని ఆదేశించారు.

అన్నదాతకు తీరని వ్యథ! పంట చేతికి అందేదశలో తుఫాను అన్నదాతలకు అపారనష్టం మిగిల్చింది. పొలాల్లో వర్షపు నీరు చేరింది. చిలకలూరిపేట మండల పరిధిలో సుమారు 25వేల వరకు సాగుభూమి ఉండగా ఇందులో అత్యధిక శాతం పత్తి, మొక్కజొన్న, కంది, వరి సాగుచేస్తు న్నారు. వ్యవసాయ, ఉద్యాన అధికారులు పూర్తి స్థాయిలో పంట నష్టం అంచనా వేయాల్సి ఉంది.

పరిస్థితిని పర్యవేక్షించిన పోలీసు, రెవెన్యూ అధికారులు

విశాలాంధ్ర-అమరావతి : తుఫాను కారణంగా ఎడతెరిపిలేని వర్షాలు వల్ల కృష్ణానది వరదతో ఉధృత రూపం దాల్చడంతో పల్లపు ప్రాంతాలలో నివసించే ప్రజలతో పాటు లంక ప్రాంతాలలో పంట పొలాలు వేసిన చిన్న కారు రైతాంగం తీవ్ర ఆందోళన గురవుతున్నారు. అదేవిధంగా పైనుంచి వస్తున్న వరద నీటి కారణంగా అమరావతి నుంచి విజయవాడ వెళ్లే మార్గమధ్యంలో ఉన్న పెద్దమ్మద్దూరు వాగుపై ప్రమాదవ స్థాయిలో ప్రవహిస్తున్న నీటిని అమరావతి పోలీసులు స్థానిక రెవెన్యూ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప్రయాణికులను వాగు ప్రాంతానికి రానివ్వకుండా పోలీసు, రెవెన్యూ అధికారులను ఏర్పాటు చేశారు. ప్రమాదవ స్థాయిలో ప్రవహిస్తున్న వాగులలో మూగజీవాలు, ప్రజలు దిగరాదని హెచ్చరికలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో అమరావతి సీఐ అచ్చయ్య ఎస్సై రాజశేఖర్, కొండూరి శ్రీధర్, తహశీల్దార్ దానియేలు తదితరులు పాల్గొన్నారు.

తుఫాన్ బాధితులకు భోజనం ప్యాకెట్లు పంపిణీ

విశాలాంధ్ర-ఫిరంగిపురం: మూంథా తుఫాన్ ప్రభావ కారణంగా మండల కేంద్రమైన ఫిరంగిపురంలో అల్లం వారి పాలెం లోతట్టు ప్రాంతంలో నిరాశరులైన వారికి బిజెపి నాయకుల ఆధ్వర్యంలో అధికారులు, ఇతరుల సమన్వయంతో బుధవారం ఫిరంగిపురంలో భోజనం ప్యాకెట్లను పంపిణీ చేశారు. అధికారులు, నాయకులు, ప్రజలు సమన్వయంతో పొంగిపొర్లుతున్న వాగుల కారణంగా లోతట్టుగా ఉన్న అల్లం వారి పాలెం కు చెందిన నిరాశరులైన కొంతమందికి భోజనం సదుపాయం కల్పించి బిజెపి నాయకులు అధికారులు సమన్వయంతో నిర్వాసితులను పరామర్శించి ప్రభుత్వం ఆధ్వర్యంలో సహాయ చర్యలు చేపట్టారు. కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు విశ్వనాధుని హరిబాబు, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గొర్రెపాటి చంద్రశేఖర రావు, బిజెపి మాజీ కోశాధికారి రాపూరి నారాయణరావు, బిజెపి గుంటూరు జిల్లా కార్యవర్గ సభ్యులు తిప్పారెడ్డి కాశీ విశ్వనాథరెడ్డి, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

'పక్షవాతం'పై అవగాహన సదస్సు

న్యూరో సైన్సెస్ విభాగాధిపతి డాక్టర్ విజయ

విశాలాంధ్ర-గుంటూరు

వైద్యం : పక్షవాతం వచ్చిన సమయంలో ప్రతి నిమిషం విలువైన దే విలువైనదేనని, ప్రతి నిమిషానికి సుమారు 20 లక్షల మెదడు కణాలు చనిపో తాయని న్యూరో సైన్సెస్ విభాగాధిపతి, ఇండియన్ స్ట్రోక్ అసోసియేషన్ (ఐఎస్ఎ) అధ్యక్షులు డాక్టర్ పి.విజయ అన్నారు. ప్రపంచ పక్షవాత దినోత్సవం సందర్భంగా గుంటూరులోని లలిత హాస్పిటల్ ప్రాంగణంలో డాక్టర్ పి.విజయ న్యూరో ఫ్యాకల్టీస్ డాక్టర్ వీరమ్మ, డాక్టర్ శ్రీనివాసరావు, డాక్టర్ రేష్మ, డాక్టర్ ఉషా కిరణ్, డాక్టర్ అజ్మా ఆధ్వర్యంలో 'పక్షవాతం'పై అవగాహన సదస్సు బుధవారం నిర్వహించారు. డాక్టర్ విజయ మాట్లాడుతూ పక్షవాతం అనేది ఏ వయసులోనైనా.. ఎప్పుడైనా సంభవించే ముఖ్యమైన వ్యాధి అని అన్నారు. పక్షవాతం లక్షణాలు కనిపించిన తక్షణమే అందుకు తగిన వైద్య సేవలు అందించటం ఎంతైనా అవసరం అన్నారు. పక్షవాతానికి నేడు నిర్దుష్టమైన చికిత్సలు అందుబాటులో ఉన్నాయని, గోల్డెన్ అవర్ అయిన మొదటి నాలుగున్నర గంటల లోపు పేషెంట్ని స్ట్రోక్ రెడీ హాస్పిటల్కి తీసుకువెళ్ళే సిటీ స్కాన్ చేసి పక్షవాతం రకం నిర్ధారించి క్లాట్ మూలంగా ఇస్కీమిక్ స్ట్రోక్ అయితే ఐవి థ్రోంబోలైటిక్ థెరపీ ద్వారా రక్తం గడ్డ కరిగించే మందు ఇచ్చి, సాధారణ స్థితికి వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు. గోల్డెన్ అవర్ నాలుగు గంటలన్నర మాత్రమే కాబట్టి పక్షవాతం లక్షణాలను వెంటనే గుర్తించి తక్షణమే సీటీ స్కాన్, న్యూరాలజిస్ట్ సేవలు 24 గంటలు అందుబాటులో ఉన్న స్ట్రోక్ రెడీ హాస్పిటల్కి తీసుకెళ్లడం ముఖ్యమన్నారు. ఆలస్యం చేస్తే మెదడుకు నష్టం పెరిగి శాశ్వత అంగవైకల్యం సంభవించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని చెప్పారు. ప్రతి రోజు కనీసం 30 నిమిషాలు నడక లేదా వ్యాయామం చేయడం, బీపీ మరియు షుగర్ నియంత్రణలో ఉంచుకోవడం, ధూమపానం మరియు మద్యపానం మానుకోవడం, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం, బ్లడ్ కొలెస్ట్రాల్ తగ్గించుకోవడం, ధ్యానం, యోగ వంటి పద్ధతుల ద్వారా పక్షవాతాన్ని నివారించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్ట్రోక్ సర్వైవర్స్, కేర్ గివర్స్, సాధారణ ప్రజలు, ఆసుపత్రి సిబ్బంది, నర్సింగ్ కాలేజ్ విద్యార్థులు పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

పొంగిన వాగులు.. అప్రమత్తమైన అధికారులు



విశాలాంధ్ర-పిడుగురాళ్ల: మొంథా తుఫాను ప్రభావంతో 2 రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షా లకు పలు వాగులు ఉగ్రరూపంతో పొంగి ప్రవహిస్తున్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తమయ్యారు. పిడుగురాళ్ల పట్టణంలోని ఆర్టీసీ బస్సు డిపో వెనుక ఉన్న వాగు ఉధృతంగా ప్రవహిస్తూ యరపతినేని నగర్ వైపునకు వెళ్లే రాకపోకలకు అవాంతరం ఏర్పడడంతో మున్సిపల్ కమిషనర్ ఏ శ్రీనివాసరావు, సిఐ వెంకట్రావు క్షేత్రస్థాయిలో పరిశీలించి ముందు జాగ్రత్త చర్యలు చేపట్టారు. బ్రిడ్జిపై నుంచి పారుతున్న వరద నీటిని మళ్లించేందుకు జేసీబీతో గండి పెట్టించారు. మండలంలోని జానపాడు గ్రామ చెరువు వరద నీటితో నిండిపోయి ప్రమాదకరంగా మారటంతో జెసిబితో గండిపెట్టి వరద నీటిని మళ్లించి పోలీసులు పరిస్థితిని పర్యవేక్షించారు. మాచవరం పోలీసులు వాగు వద్ద కంప వేసి రహదారిని స్తంభింప చేసి గస్తీ ఏర్పాటు చేశారు.

బహిరంగ ప్రకటన

నా క్లయింట్ గుంటూరు జిల్లా, మంగళగిరి టౌన్, బాప్టిస్ట్ పేట, డోర్ నెం:5-574 రు వాస్తవ్యులు అయిన కొలకలూరి ఐజక్ న్యూటన్ గారి కుమార్తె కొలకలూరి జ్యోతి, వయస్సు 50 సం॥లు వారి ద్వారా సంజాయిషి పొందిన పిమ్మట యావన్మందికి తెలియజేయునది ఏమనగా, నా క్లయింట్ నకు కొలకలూరు గ్రామ రెవెన్యూ పరిధిలో ఈ దిగువ తెలపిన సర్వే 1361-2 నెంబర్ నందు య.0.49 సెంట్ల భూమి విస్తీర్ణంమును వెబ్ ల్యాండ్ అడంగల్ లో నా క్లయింట్ యొక్క పేరు నమోదు చేయుటకు గాను శ్రీ తెనాలి తహసిల్దార్ గారికి అప్లై చేయగా, కొలకలూరు గ్రామ సర్వే నెంబర్ ల యొక్క వెబ్ ల్యాండ్ అడంగల్ నందు ఈ క్రింది పేర్కొన్న రైతుల పేర్లు నమోదు కాబడి యున్నవి.

క్రమ సంఖ్య	సర్వే నెంబర్	పూరా విస్తీర్ణం	అనుభవదారు పేరు	విస్తీర్ణం (సెంట్లు)	అనుభవ స్వభావం
1	1361-2	2.46	షేక్ గఫూర్ (మదార్ సాహెబ్)	1.25	కొనుగోలు
2			నల్లూరు వెంకట రత్తయ్య (రామయ్య)	0.03	వారసత్వం
3			షేక్ శిలార్ (రాజాఖాన్)	0.21	కొనుగోలు
4			వీరంకి పవన్ సాయి వివేక్ (శివ శంకరరావు)	0.97	కొనుగోలు

కానీ క్షేత్ర స్తాయి విదారణలో శ్రీ షేక్ గఫూర్ తండ్రి మథర్ సాహెబ్ అనువారు అడంగల్ నందు తప్పుగా నమోదు కాబడినారని, నల్లూరు వెంకటరత్తయ్య, తండ్రి .రామయ్య, షేక్ శిలార్,తండ్రి రాజఖాన్ అను వార్లను మరియు చుట్టు ప్రక్కల రైతులను విచారించగా అసలు ఆ పేరుతో ఎవరు అనుభవములో లేరని తెలిపియున్నారు. కావున కొలకలూరు గ్రామ సర్వే నెంబర్ 1361-2 లోని అడంగల్ నందు తప్పుగా నమోదు కాబడిన నల్లూరు వెంకట రత్తయ్య, తండ్రి రామయ్య, షేక్ శిలార్, తండ్రి. రాజఖాన్ అనువారి పేరు అడంగల్ నందు తొలగించి వారి స్తానములో Miss.కొలకలూరి జ్యోతి తండ్రి ఐజక్ న్యూటన్ పేరు నమోదు చేయు విషయమై ఎవరికైనా ఏవిధమైన అభ్యంతరాలు ఉన్న యెడల ఈ నోటీసు ప్రచురించిన నాటి నుండి 15 రోజుల లోపు శ్రీ తెనాలి తహసిల్దార్ వారికీ తెలియజేయవలసినదిగా కోరడమైనది. అట్లు కానీ పక్షములో ఎవరైన ఏ విధమైన అన్యాక్రాంతము చేసినచో మేము తీసుకొను చర్యలకు మీరే బాధ్యులు. ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయుచున్నాము

బుల్లా చందు,B.Tech,B.L.,
బుల్లా రమేష్ బాబు, B.A., L.L.B.
అడ్వకేట్ & నోటరీ, గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్,
డోర్.నెం.5-517, రాజీవ్‌సెంటర్, మంగళగిరి,
గుంటూరు జిల్లా, సెల్ :9394076578

స్థలము: కొలకలూరు
తేది : 28-10-2025

బహిరంగ ప్రకటన

నా క్లయింటు అయిన గుంటూరుజిల్లా, తెనాలి టౌను, బాలాజీరావుపేట, 5వ లైను, డోర్.నెం. 8-17-67 కాపురస్తులు గొట్టుముక్కల వెంకట రమణ గారి సూచనలమేరకు యావన్మందికీ తెలియ జేయునది ఏమనగా, దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తి గుంటూరుజిల్లా, తాడికొండ(మం),పొన్నెకల్లు గ్రామ కాపురస్తులు 1)చల్లా శివ, S/o.కోటేశ్వరరావు, 2) చల్లా గోపీకృష్ణ, S/o.వెంకటేశ్వర్లు, 3)చల్లా శంకరమ్మ, W/o.వెంకటేశ్వర్లు, 4))బొంతా ఆదెమ్మ,D/o.వెంకటేశ్వర్లు గార్లకు చెందిన ఆస్తిని విక్రయించుటకు బహిరంగపరచగా నా క్లయింటు కొనుగోలు చేయుటకు సిద్ధపడి యున్నారు. కావున దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిపై ఎవరికైనా ఏవిధమైన అభ్యంతరములు, తనఖాలు, తాకట్లు, కోర్టు జప్తులు ఇతర క్లయిములు వగైరాలు వున్నయెడల ఈ ప్రకటన తేది నుండి వారం రోజుల లోగా నాకు గాని, నాక్లయింటుకు గాని వ్రాత పూర్వకమైన ఆధారాలతో తెలియజేయగలరు. గడువులోగా ఎట్టి క్లయిములు రానియెడల నిష్పేచి ఆస్తిగా భావించి నాక్లయింటు సదరు చల్లా శివ వగైరాల వద్ద నుండి సక్రమమైన విక్రయ దస్తావేజులు పొందగలరని,తదుపరి వచ్చు ఎట్టి క్లయిములు షెడ్యూలు ఆస్తినిగాని, నాక్లయింటు హక్కులను గాని బెండుచేయజాలవు.

షెడ్యూలు: గుంటూరు డి., తాడికొండ సబ్.డి & మండలం, పొన్నెకల్లు గ్రామం సర్వే నెం.341/1లో య.0-65శెంట్లు మరియు సర్వే నెం.343/1లో య.0-67శెంట్లు వెరశి రెండు నెంబర్లు తాలూకు య.1-32శెంట్లు.

వై. కాశి కొండా రెడ్డి, అడ్వకేట్
విద్యానగర్, గుంటూరు. సెల్ : 9848560627

CHANGE OF DOB

I, P PUSHPA mother of No: 2616651K, Rank: HAV, Name: VIJAYAKUMAR PALYAM, MRC records, R/o. Door No:4-35, Puli Madugu, Ragimanipenta, Chittoor District, Andhra Pradesh - 517429. That my date of birth was erroneously mentioned in my son's service records as 01-04-1965 instead of 01-01-1965 (as per my Aadhar Card) vide affidavit dated 29-10-2025 before the Notary. Henceforth I declare my correct date of birth is 01-01-1965 for all purposes.

CHANGE OF DOB

I, P RAMACHANDRAIAH father of No: 2616651K, Rank: HAV, Name: VIJAYAKUMAR PALYAM, MRC records, R/o. Door No:4-35, Puli Madugu, Ragimanipenta, Chittoor District, Andhra Pradesh - 517429. That my date of birth was erroneously mentioned in my son's service records as 08-03-1960 instead of 01-01-1955 (as per my Aadhar Card) vide affidavit dated 29-10-2025 before the Notary. Henceforth I declare my correct date of birth is 01-01-1955 for all purposes.

ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయండి : ఆరేటి

విశాలాంధ్ర-పొన్నూరు : భారతదేశంలో బ్రిటీష్ పరిపాలనకు వ్యతిరేకంగా పోరాడుతూ కార్మిక హక్కులు సాధించటం కోసం ఏర్పడిన మొట్టమొదటి కార్మిక సంఘం ఏఐటీయూసీ అని పొన్నూరు నియోజకవర్గ ఏఐటీయూసీ అధ్యక్షులు ఆరేటి రామారావు అన్నారు. స్థానిక ఏఐటీయూసీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 1820 అక్టోబర్ 31వ తేదీన బొంబాయిలో స్వాతంత్ర సమరయోధులు లాలా లజపతిరాయ్ నాయకత్వంలో ఏర్పాటు చేయబడిందని, ఇప్పటికీ 105 సంవత్సరాలు పూర్తి చేసుకుని 106 సంవత్సరం లోకి అడుగిడిందని చెప్పారు. కావున శుక్రవారం పొన్నూరు పట్టణంలోని ఏఐటీయూసీ అనుబంధ కార్మిక సంఘాలు జెండా విష్కరణ కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ఏఐటీయూసీ జిల్లా కౌన్సిల్ మెంబర్ గుంటూరు ఏడు కొండలు అధ్యక్షత వహించగా రాడ్ బెండింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు మిక్కిలిజం కార్పెంటర్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు బత్తిన శ్రీనివాసరావు, పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు గుమ్మడి రోశయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతు సంఘం నాయకుల పర్యటన

విశాలాంధ్ర-యడ్లపాడు : మండలంలో మొంథా తుఫాను సృష్టించిన బీభత్సాన్ని రైతు సంఘ నాయకులు బుధవారం పరిశీలించారు. రైతు సంఘం నాయకులు కల్లూరి రామారావు, నూతలపాటి కాళిదాసు, పోపూరి వినయ్, ఉప్పలపాటి శ్రీనివాసరావు, ముత్తవరపు వెంకటరావు, రైతులు భారీగా నష్టపో యారని ఆవేదన వ్యక్తంచేశారు. యడ్లపాడు గ్రామంలో నేషనల్ హైవే అధికారుల నిర్లక్ష్యపు వైఖరి కారణంగా సర్వీసు రోడ్డు వెం బడి డ్రైనేజీ లేకపోవడం వలన పలు గృహాలలోకి నీళ్లు చేరటమే కాకుండా ఈ డ్రైనేజీలో కొంత భాగం పెదనందిపాడు బ్రాంచ్ కాలంలో కలవడం జరుగుతుందని, ఈ నీరు తాగునీటి అవస రాల కోసం వినియోగించడం వలన ప్రజలు రోగాలు పడే అవకాశం ఉన్నందున వెంటనే అధికారులు సర్వీసు రోడ్డును పూర్తి చేసి డ్రైన్ నిర్మాణం చేపట్టి సమస్యను పరిష్కరించవలసిందిగా కోరారు.

సమగ్ర కులగణనకు కూటమి ప్రభుత్వం శ్రీకారం హర్షనీయం

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: ఆంధ్రప్రదేశ్‌లో సమగ్ర కులగణన చేపట్టేందుకు కూటమి ప్రభుత్వం నిర్ణయాన్ని స్వాగతిస్తూ బీసీ సామాజిక వర్గం ముఖ్యంగా ఎంబీసీలు హర్షిస్తున్నారని జాతీయ బీసీ బహుజన ఫ్రంట్ నాయీబ్రాహ్మణ జేఏసీ ఏపీ అధ్యక్షులు తాటికొండ నరసింహారావు పేర్కొన్నారు. బీసీలు అత్యంత వెనుకబడిన కులాలు గత 30 సంవత్సరాలుగా చేసిన పోరాట ఫలితంగా జాతీయస్థాయిలో జనగణతో పాటు సమగ్ర కులగణన కు కేంద్రం ముందుకు రావడం బీసీల కోరిక నెరవేరినట్లు గా భావిస్తున్నారని తెలిపారు. అందులో భాగంగా నవంబర్ 7వ తేదీ నుండి రాష్ట్రంలో సమగ్ర కులగణన నిర్వహించేందుకు సిద్ధపడ టం చారిత్రక నేపథ్యం అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబుకు ప్రత్యేక ధన్య వాదాలు నరసింహారావు తెలిపారు.

పునరావాస కేంద్రంలో మందులు పంపిణీ

విశాలాంధ్ర-పొన్నూరు: పొన్నూరు పట్టణంలోని జడ్పీ పాఠశాల పునరావాస కేంద్రంలో బుధవారం మున్సిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్ బాబు ఆధ్వర్యంలో తుఫాను బాధితులకు ఉచిత మందులు పంపిణీ చేశారు. ఇళ్ల ముందు నీరు నిల్వ లేకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచు కో వాలని అవగాహన కల్పించారు. ముందస్తు చర్యల్లో భాగంగా జ్వరం, నొప్పులు, ఆయింట్మెంట్ మందులు అందించారు.

తుఫాను అనంతర చర్యలు వేగవంతం చేయాలి : కలెక్టర్

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: తుఫాను అనంతర చర్యలు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఆదేశించారు. తుఫాను అనంతర చర్యలపై సంబంధిత అధికారులతో బుధవారం టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. పారిశుధ్యం లోపం లేకుండా చూడాలని ఆదేశించారు. పునరావాస కేంద్రాలలో కూడా పారిశుధ్య పనులు కొనసాగాలని స్పష్టం చేశారు. ఎక్కడా నీరు నిలవ ఉండరాదని అన్నారు. కాలువల్లో పూడికలు ఉంటే తొలగించాలని ఆదేశించారు. కాజ్ వేల వద్ద నిరంతర పర్యవేక్షణ జరగాలని ఆదేశించారు. విద్యుత్ పునరుద్ధరణ త్వరగా జరగాలని, రహదారులపై చెట్లు పడిపోయి ఉంటే తొలగింపు వేగవంతం చేయాలని చెప్పారు. తుఫాను రీత్యా ఏర్పడిన ఇబ్బందులు ప్రజలు చెప్పే వాటికి ప్రాధాన్యత ఇచ్చి పనులు పూర్తి చేయాలని సూచించారు. జిల్లాలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికార యంత్రాంగం పనిచేయడాన్ని అభినందించారు.

వసతి గృహాలు, పాఠశాల భవనాలు తనిఖీ చేయాలి

వసతి గృహాలు, పాఠశాల భవనాలు వర్షానికి బాగా తడిసి ప్రమాదకరంగా ఉండవచ్చని, తడి గోడలు విద్యుత్ ప్రవాహానికి కారణం కావచ్చని, వాటిని జిల్లా విద్యా శాఖ అధికారి, సంక్షేమ శాఖల అధికారులు తనిఖీలు నిర్వహించి సురక్షితంగా ఉన్నాయని నిర్ధారణ అనంతరం మాత్రమే విద్యార్థులను అనుమతించాలని ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ మాట్లాడుతూ పునరావాస కేంద్రాలలో ఉన్నవారికి ఒక వ్యక్తికి వెయ్యి రూపాయలు చొప్పున నగదు ఇవ్వాలని ప్రభుత్వ ఆదేశాలు అన్నారు. అయితే ఒక కుటుంబం నుండి ముగ్గురు అంతకంటే ఎక్కువ మంది ఉన్నప్పటికీ గరిష్ఠంగా మూడు వేలు మాత్రమే చెల్లించాలని స్పష్టం చేశారు. జిల్లా పంచాయతీ అధికారి బి.వి. నాగ సాయి కుమార్ పారిశుధ్య కార్యక్రమాలు ప్రారంభించామని చెప్పారు. ఈ టెలి కాన్ఫరెన్స్‌లో జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజావలి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ప్రజలు ఇబ్బందులు పడకుండా చర్యలు : మేయర్ కోవెలమూడి

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: మొంథా తుఫాన్‌ను సమర్థవంతంగా ఎదుర్కొన్నామని, నగరంలో ప్రజలు ఇబ్బందులు పడకుండా ఎప్పటికప్పుడు ప్రణాళికా బద్ధంగా అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో కృషి చేయడం ద్వారా ప్రాణ, ఆస్తి నష్టం లేకుండా చూసామని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర, కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. బుధవారం మేయర్, కమిషనర్ లు రామాంజనేయపేట, ఇన్నర్ రింగ్ రోడ్, శ్రీకృష్ణదేవరాయ నగర్, తుఫాన్ నగర్ లను పరిశీలించి, తుఫాన్ ప్రభావంపై ప్రజలను వివరాలు అడిగి తెలుసుకొని, తదుపరి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. మేయర్ మాట్లాడుతూ తుఫాన్‌ని ఎదుర్కోడానికి జీఎంసి ఆధ్వర్యంలో విస్తృత చర్యలు తీసుకున్నామన్నారు. కమిషనర్ మాట్లాడుతూ, తుఫాన్ నేపథ్యంలో గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో ముందస్తుగా కచ్చా డ్రైన్ల ఏర్పాటు, మేజర్ డ్రైన్లలో పూడికతీత చేపట్టడం వలన పలు కాలనీలు ముంపు బారిన పడలేదన్నారు. పర్యటనలో కార్పొరేటర్ బి.స్మిత పద్మజ, డిఈఈ శ్రీనివాస్, నోడల్ అధికారులు, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, పాల్గొన్నారు.

పునరావాస కేంద్రం తనిఖీ బుడంపాడులో నగర పాలక సంస్థ ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని నగర మేయర్ నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర నగర పాలక సంస్థ అధికారులతో కలిసి బుధవారం పరిశీలించారు. ఆహారం, తాగునీరు, మౌలిక వసతుల గురి ంచి అధికారులను అడిగి తెలుసుకొన్నారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా వారికి అవసరమైన అన్ని సదుపాయాలను ఏర్పాటు చేయాలని నోడల్ అధికారులను ఆదేశించారు.

పంట నష్టం ముందస్తు అంచనా

విశాలాంధ్ర-యడ్లపాడు : మొంథా తుఫాను నష్టం అంచనాలకు ముందస్తుగా బుధవారం వ్యవసాయ శాఖ అధికారులు మండలంలో పర్యటించారు. వ్యవసాయ శాఖ అధికారి ఏ.హరిప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సర్వేలో పల్నాడు సహాయ వ్యవసాయ సంచాలకులు కె.శ్రీనివాసరావు రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడి పంటల స్థితిని, నష్టాల పరిమాణాన్ని తెలుసుకున్నారు. మురుగునీటిని వీలైనంత త్వరగా పోయే మార్గం కల్పించి పంటలో చాళ్ళు ఏర్పాటు, 2 శాతం యూరియా లేదా 2 శాతం పొటాషియం నైట్రేట్ లేదా 2 శాతం 19:19:19 ని 1 శాతం మెగ్నీషియం సల్ఫేట్‌తో పాటుగా రెండు సార్లు 7 రోజుల వ్యవధిలో పిచికారీ చేసుకోవాలని సూచించారు. కాయ కుళ్ళుని తగ్గించడానికి 3 గ్రా. కాపర్ ఆక్సీ క్లోరైడ్ (సీఓసీ) 0.1 గ్రా. స్ట్రెప్టోసైక్లిన్ / లీ. పిచికారీ చేయాలన్నారు. గూడ, కాయ రాలడం ఎక్కువగా ఉంటే ప్లానోఫిక్స్ (4.5 శాతం నాప్తలీన్ అసిటిక్ ఆసిడ్) 0.25 మి.లీ./లీ. మోతాదులో పిచికారీ చేయాలని సూచించారు. అత్యధికంగా పత్తి పంట అధిక విస్తీర్ణంలో దాదాపు 2800 హెక్టార్ల విస్తీర్ణంలో, మొక్కజొన్న 26, సజ్జలు 6 హెక్టారు వరి, కంది 2 హెక్టార్లలో నష్టం వాటిల్లినట్లు అధికారులు వివరించారు. కార్యక్రమంలో ఏఈఓ జీవన్ నాయక్, వ్యవసాయ సహాయకులు, రైతులు ఉప్పలపాటి శ్రీనివాసరావు(బాబు) తదితరులు పాల్గొన్నారు.

పేదలకు దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర-తాడేపల్లి: ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో మొంథా తుఫాన్ కారణంగా తాడేపల్లి నులకపేట డ్రైవర్స్ కాలనీ రాయల్ పబ్లిక్ స్కూల్‌లో, ముగ్గురోడ్డు ఎంపియుపి స్కూల్, తాడేపల్లి కె.వి.ఆర్ జడ్పీ హైస్కూల్లో పునరావస కేంద్రాలలో ఆశ్రయం పొందుతున్న 300 మందికి సుమారు రూ.60 వేలు విలువ గల దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ అడిషనల్ కమిషనర్ శకుంతల, డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్, పాల్గొని బాధితులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారు ప్రజలకు సేవ చేయటం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మంగళగిరి సబ్ బ్రాంచ్ చైర్మన్ ఇసునూరి అనిల్ చక్రవర్తి, వైస్ ప్రెసిడెంట్ గాజుల శ్రీనివాసరావు, సెక్రటరీ ట్రెజరర్ అందే మురళి తదితరులు పాల్గొన్నారు.

ముంపునకు గురైన పంట పొలాలను పరిశీలన

విశాలాంధ్ర-రాజుపాలెం : రాజుపాలెం మండలం అనుపాలెం గ్రామంలో మొంథా తుఫాన్ వరదకి నీటమునిగిన పంట పొలాలను పొంగి పొర్లుతున్న వాగులను సత్తెనపల్లి నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి బుధవారం పరిశీలించారు. సుధీర్ భార్గవ రెడ్డి మాట్లాడుతూ మొంథా తుఫాన్ కారణంగా రాజుపాలెం మండలం అనుపాలెం గ్రామంలో వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయని పంట పొలాలు నీట మునిగాయని, తక్షణమే ప్రభుత్వం స్పందించి నీట మునిగిన పంట పొలాలకు రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలన్నారు.

వరద బాధితులకు వైసీపీ నేతలు పరామర్శ

విశాలాంధ్ర-వినుకొండ:వైసీపీ పీఏసీ మెంబర్, వినుకొండ మాజీ శాసన సభ్యులు బొల్లా బ్రహ్మ నాయుడు ఆదేశాలు మేరకు వినుకొండ మొంథా తుఫాన్ కారణంగా వినుకొండ పట్టణం లోని పలు చోట్ల జలమయమై నీట మునిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురికాగా, వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ కన్వీనర్ కొత్తమసు శివ, ప్రముఖ న్యాయవాది- పల్నాడు జిల్లా అధికార ప్రతి నిధి ఎం. ఎన్ ప్రసాద్, నియోజవర్గ స్థాయి నాయకులు ఆ ప్రాంతాన్ని సంద ర్శించి ప్రాంత వాసుల కుటుంబాలకు ఆహార పొట్లాలు అందజేయడం జరిగింది. కూటమి ప్రభుత్వం వాలంటీర్లను తొలగించి, సచివాలయ వ్యవస్థను నిర్వీర్యం చేయటం వల్లనే సకాలంలో సహాయక చర్యలను చేపట్ట లేకపోయిందని, గతంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది చేత దెబ్బతిన్న ఇళ్లను సర్వే చేయించి వారికి ఆరువేల రూపాయలు ఆర్థిక సాయం చేసిందని, తక్షణమే ప్రభుత్వ అధికారులు స్పందించి దెబ్బతిన్న ఇళ్లకు నష్టపరిహారం అందజేయాలన్నారు.

వ్యవసాయాధికారుల సూచనలు పాటించండి

విశాలాంధ్ర-మాచర్ల : కురుస్తున్న వర్షాల ధాటికి పంటలు దెబ్బతినే అవకాశాలున్నాయని రైతులు వ్యవసాయ అధికారుల సూచనలు పాటించి పంటలను కాపాడుకోవాలని ఏడీఏ ఈ.జగదీశ్వర్‌రెడ్డి కోరారు. బుధవారం ఏడీఏ జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ పంట పొలాలలో మురుగునీటిని వీలైనంత త్వరగా బయటికి పోయే మార్గం కల్పించాలని, పైర్లలో చాళ్ళు ఏర్పాటు చేసి మొక్కలలో గాలి, వెలుతురు తగిలేలా చూసుకోవాలన్నారు. ఏడు రోజుల వ్యవధిలో రెండుసార్లు 2 శాతం యూరియా లేదా 2 శాతం పొటాషియం నైట్రేట్ లేదా 2 శాతం 19:19:19ని 1 శాతం మెగ్నీషియం సల్ఫేట్, 5 గ్రా./లీ బోరాక్స్ 10–15 రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారీ చేయాలన్నారు. అదేవిధంగా కాయ కుళ్ళుని తగ్గించడానికి 3 గ్రా.కాపర్ ఆక్సీ క్లోరైడ్(సీఓసీ) 0.1గ్రా. స్ట్రెప్టోసైక్లిన్/లీ. మొక్కల క్రింది భాగపు కొమ్మలు, పచ్చటి కాయలు తడిసేలా పిచికారీ చేయాలి. ఆకు మచ్చ తెగులు వృద్ధి చెందకుండా ఉండడానికి ముందస్తు చర్యగా 3 గ్రా./లీ. మాంకోజెబ్ లేదా కాపర్ ఆక్సీ క్లోరైడ్(సీఓసీ) పిచికారీ చేయాలి. గూడ, కాయ రాలడం ఎక్కువగా ఉంటే ప్లానోఫిక్స్(4.5 శాతం నాప్తలీన్ అసిటిక్ ఆసిడ్) 0.25 మి.లీ./లీ. మోతాదులో పిచికారీ చేయాలి. మురుగునీటిని వీలైనంత త్వరగా పోయే మార్గం కల్పించడం, వర్షాలు తగ్గిన తరువాత పొడి వాతావరణంలో ప్రతి తీతను చేయాలని, ఆకు మచ్చ తెగులు వృద్ధి చెందకుండా ఉండడానికి ముందస్తు చర్యగా 3 గ్రా./లీ. మాంకోజెబ్ లేదా కాపర్ ఆక్సీ క్లోరైడ్(సీఓసీ) పిచికారీ చేయాలని ఆయన సూచించారు. పంటలను ఎప్పటికప్పుడు రైతులు పరిశీలించి తగు సూచనలకు వ్యవసాయ అధికారులను సంప్రదించాలని ఆయన కోరారు.

తిరుమల డైరీ యాజమాన్య హక్కుల్లో తమకు వాటా ఇవ్వకుండా మోసం చేశారు

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట : తిరుమల డైరీ యాజమాన్య హక్కుల్లో తమకు వాటా ఇవ్వకుండా డైరీ ఎండీ బత్తిని నాగేశ్వర రావు మోసం చేశారని సోదరులు ఆరోపించారు. తిరుమల డైరీలో రావాల్సిన వాటాల గురుంచి బాధిత కుటుంబ సభ్యులు బందరు రోడ్డు లబ్బీపేట లోని ఓ హోటల్లో విలేకరుల సమావేశం జరిపారు. ఈ సందర్భంగా తిరుమల డైరీ మేనేజింగ్ డైరెక్టర్ బత్తిని నాగేశ్వరావు సోదరుడు బత్తిని ప్రభాకర్ మాట్లాడుతూ 1995లో ప్రకాశం జిల్లా వెల్లల చెరువు వద్ద తిరుమల డైరీ ని మా నాన్న కోటేశ్వరరావు ప్రారంభించారని తెలియజేశారు. మేము మొత్తం 8మంది సోదరులమని, తిరుమల డైరీ విషయంలో మా అన్న, డైరీ ఎండీ బత్తిని నాగేశ్వర రావు నలుగురు సోదరులను మోసం చేశారని అన్నారు. మా అన్న పేరు మీద ట్రాన్స్ ఫర్ అయిన డైరీ షేర్లు ఫోర్జరీ ద్వారా జరిగాయని వెల్లడించారు. మా సోదరులకు ఆస్తి సమాన భాగంగా పంపిణీ చేయలేదన్నారు. తిరుమల డైరీలో రావాల్సిన షేర్లు మా నలుగురు సోదరులకి దక్కలేదన్నారు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు కూడా చేసినట్లు తెలియజేశారు. మా తండ్రి నుంచి రావాల్సిన వారసత్వ ఆస్తిని కూడా నాగేశ్వర రావు మోసపూరితంగా తనకు మళ్లించుకున్నారని ఆరోపించారు. శివ ప్రసాద్ అనే ఒక సోదరుడు తనకు తిరుమల డైరీలో రావాల్సిన 16500 షేర్లు కోసం 2000సంవత్సరంలో నోటీసు పంపారన్నారు. నోటీసు రావటంతో సోదరులను మోసం చేయవద్దని భాగస్వాములు నాగేశ్వర రావును మందలించారని, దీంతో శివప్రసాద్ కు తెలియకుండా షేర్లు అన్నీ నాగేశ్వర రావు బదిలీ చేసుకున్నారన్నారు. ఎవరైనా కుటుంబం నుంచి ఎదురు తిరిగితే నాగేశ్వర రావు వాళ్లను కుటుంబ నుంచి బయటకు పంపుతున్నారని ఆరోపించారు. షేర్ హోల్డర్స్ ను బయటకు పంపాలన్నా బ్యాంక్ ద్వారా సెటిల్ చేయాలనే నిబంధన ఉన్నా ఆయన అవి పాటించలేదన్నారు. 8 మంది సోదరులకు 2.50 పైసా వాటాలు ఉన్నాయని నాగేశ్వర రావు మొదట్లో మమ్మల్ని కన్విన్స్ చేసి వ్యాపారం చేసేవారని అన్నారు. ఆస్తులు మొత్తం తన పేరు మీద పెట్టకోవటాన్ని తాము నిలదీశామన్నారు. డైరీకి రుణాలు కావాలంటే అందరు ఉంటే ఇబ్బంది కాబట్టి అందరు తరపున నేనే ఉంటున్నాను అని అబద్ధాలు చెప్పారన్నారు. డైరీ అమ్మినపుడు మీకు సెటిల్ చేస్తానని చెప్పి 2013 లో జర్మనీ కంపెనీకి 1900 కోట్లకు అమ్మేశారన్నారు. ఇందులో టాక్స్ పోగా నాగేశ్వర రావుకి 235 కోట్లు వచ్చిందన్నారు. నాగేశ్వరరావుకు వచ్చిన డబ్బులో 100 కోట్లను భార్య పేరుతో 2014లో టాక్స్ ఫ్రీ బాండ్లు తీసుకున్నారన్నారు. ఇపుడు దాని విలువ 315 కోట్లకు చేరిందన్నారు. మాకు వారసత్వ హక్కుగా రావాల్సిన వాటాను నాగేశ్వర రావు అల్లుళ్లు అనుభవి స్తున్నారన్నారు. మేం అనుభవించాల్సిన ఆస్తిని నాగేశ్వరావు కుటుంబ సభ్యులు తీసుకోవటం బాధగా ఉందన్నారు. మా ఆర్థిక లాభాలను ఆయనే అనుభవిస్తున్నారని, డైరీ అమ్మినపుడు కుటుంబ సభ్యులు అందరి పేరు మీద అకౌంట్స్ ఓపెన్ చేసి ఫ్యామిలీకి 50 లక్షలు మాత్రమే డిపాజిట్ చేశారన్నారు. అదేమిటని ప్రశ్నిస్తే కంపెనీ అమ్మినపుడు రెండేళ్ల పాటు 200 కోట్లను హోల్డ్ చేశారని, 2016లో రాగానే మీకు ఇస్తానని చెప్పి మోసం చేశారన్నారు. మాకు ఇచ్చిన 50 లక్షలు తనకి వచ్చిన షేర్ లో ఇచ్చినట్టు చెప్పి మమ్మల్ని మోసం చేశారన్నారు. తిరుమల డైరీ నుండి రావాల్సిన షేర్స్ రాని కారణంగా మా వద్ద ఉన్న షేర్ డాకుమెంట్స్ మీడియా ముందు ప్రవేశ పెడుతున్నామన్నారు. తిరుమల డైరీ మా వారసత్వ ఆస్తి అని, నాగేశ్వర రావు సొంత ఆస్తి కాదన్నారు. తిరుమల డైరీ బాధ్యతలు పెద్ద కొడుకు అయిన నాగేశ్వరావుకి అప్పగిస్తే నలుగురు సోదరులను నిలువునా మోసం చేశారన్నారు. నాగేశ్వరావు ఆయనకు అనుకూలంగా ఉన్న తమ్ముళ్లకు మాత్రమే షేర్ ఇచ్చారని, మా 8వ సోదరుడి మృతిపై కూడా మాకు అనుమానాలు ఉన్నాయన్నారు. గతంలో నాగేశ్వర రావు మీద ప్రకాశం జిల్లాలో చీటింగ్ కేసు కూడా నమోదైందని, మరోసారి ఈ విషయంపై డీజీపీ నీ కలిసి ఫిర్యాదు చేశామన్నారు. విలేకరుల సమావేశంలో బత్తిని వెంకటేశ్వరరావు, బత్తిని గణేష్, బత్తిని వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

ముంపు ప్రాంతాల్లో రెడ్ క్రాస్ సొసైటీ సేవలు

విశాలాంధ్ర-విజయవాడ: తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఎన్టీఆర్ జిల్లా కమిటీ విశేష సేవలు అందిస్తుంది. విజయవాడ నగరంలోని పల్లపు ప్రాంతాల్లో నీటిముంపునకు గురైన కుటుంబాలను బుధవారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఎన్టీఆర్ జిల్లా కమిటీ పలు సేవా కార్యక్రమాలు నిర్వహించింది. పూరిగుడిసెలు, రేకుల షెడ్డుల్లో ఉంటున్న నిరుపేదలకు దుప్పట్లు, టవల్స్, టార్పాలిన్స్ అందించారు రెడ్ క్రాస్ సొసైటీ ఎన్టీఆర్ జిల్లా కమిటీ చైర్మన్ డాక్టర్ జి.సమరం, వైస్ చైర్మన్ డాక్టర్ వెలగా జోషి, సెక్రెటరీ చిట్టిబాబు, సభ్యులు బలరాం ఆధ్వర్యంలో పలు ప్రాంతాల్లో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. నగరంలోని ముంపునకు గురైన వేరువేరు ప్రాంతాలను రెడ్ క్రాస్ సొసైటీ కమిటీ విస్తృతంగా పర్యటించింది. ఆయా ప్రాంతాల్లో నిరుపేదలకు అవసరమైన అంశాల గుర్తించి అధ్యయనం చేసింది. ఆటోనగర్ ప్రాంతంలోని పలు కుటుంబాలకు టార్పాలిన్లు, దుప్పట్లు, టవల్స్ ఉచితంగా పంపిణీ చేసింది. కె.బి.ఎన్ విద్యార్థులు పాల్గొన్నారు.

31న ఉమ్మడి జిల్లాల ఓపెన్ క్లాసిక్ పవర్ లిఫ్టింగ్ పోటీలు : యలవర్తి

విశాలాంధ్ర-గుడివాడ : ఈ నెల 31వ తేదిన ఎన్టీఆర్ మెమోరియల్, ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల ఓపెన్ క్లాసిక్ పవర్ లిఫ్టింగ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎన్టీఆర్ స్టేడియం ఉపాధ్యక్షులు యలవర్తి శ్రీనివాసరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అయన మాట్లాడుతూ క్రీడా ప్రణాళికలో భాగంగా ఎన్టీఆర్ స్టేడియంలో ఈ నెల 31వ తేది ఎన్టీఆర్ మెమోరియల్, ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల ఓపెన్ క్లాసిక్ పవర్ లిఫ్టింగ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉమ్మడి కృష్ణా జిల్లాలో ఉన్న పవర్ లిఫ్టర్లు ఈ పోటీలలో పాల్గొనవచ్చన్నారు. సంయుక్త కార్యదర్శి కిలారపు రంగప్రసాద్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌కు అవమానం : ఉప్పులేటి తారకప్రసాద్

విశాలాంధ్ర-విజయవాడ: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ స్మృతి వనంలో పారిశుధ్య నిర్వహణ అత్యంత దారుణంగా ఉందని ఇండియన్ అంబేద్కర్ సొసైటీ అధ్యక్షుడు ఉప్పులేటి తారకప్రసాద్ అన్నారు. గత ప్రభుత్వం నిర్మాణం చేసిందని నిర్లక్ష్యం చేయడం తగదని, ఎవరు కట్టించిన ప్రజల సొమ్మేనని, అది ప్రభుత్వం ఆధీనంలో ఉందని విషయాన్ని ప్రస్తుత కూటమి ప్రభుత్వం గుర్తుంచుకోవాలని సూచించారు. ప్రాంగణాన్ని ప్రతిరోజు శుభ్రం చేయించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగ నిర్మాతకు గౌరవించే చర్యలు ఉండాలని అవమానించడం తగదన్నారు. రూ. 400కోట్లతో నిర్మించిన 125 అడుగుల విగ్రహాన్ని వదిలివేయడం ప్రజలు హర్షించరని తక్షణమే కన్వెన్షన్ సెంటర్‌ను పూర్తి చేసి పర్యాటకులకు అందుబాటులోకి తీసుకురావాలని కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు.

3 ఇన్ 1 సూపర్ ఎకౌంట్ ప్రారంభించిన కోటక్ 811

విశాలాంధ్ర-విజయవాడ: భారతదేశంలో ప్రముఖ డిజిటల్ బ్యాంకింగ్ ప్లాట్‌ఫాం అయిన కోటక్ 811.. తాజాగా తన 3 ఇన్ 1 సూపర్ ఎకౌంట్‌ను ప్రారంభించింది. ఇది ఒక సేవింగ్స్ ఎకౌంట్‌గా, ఫిక్స్‌డ్ డిపాజిట్‌గా, సూపర్.మనీతో కూడిన ఒక సురక్షితమైన క్రెడిట్ కార్డుగా అన్నీ ఒకచోటే లభిస్తాయి. సులభంగా డిజిటల్ ఆర్థిక టూల్స్ కావాలనుకునే భారతీయుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. వారి కోసమే ఇది రూపొందింది. ఇందులో జీతాలు వచ్చే వ్యక్తులు, డిజిటల్ స్థానికులు, విద్యార్థులు, తొలిసారి ఉద్యోగాల్లో చేరినవారు.. ఇలా అందరూ ఉంటారు. చిన్నగా మొదలుపెట్టి, నియంత్రణలో ఉండి, తమ డబ్బుతో మరింత సాధిస్తారు. ఈ 3 ఇన్ 1 సూపర్ ఎకౌంట్ వారి అవసరాలు సులభంగా తీరేలా రూపొందింది. కోటక్ 811 అధినేత మనీష్ అగర్వాల్ మాట్లాడుతూ, "ఈ 3 ఇన్ 1 సూపర్ ఎకౌంట్‌తో ఆదా, ఖర్చు, రుణాలు అన్నీ ఒకచోటే దొరుకుతాయి. కాగితాలతో పని, సంక్లిష్టత లేకుండా డబ్బు నిర్వహించాలనుకునే వారికి ఇది సరిపోతుంది.

అల్యూమినియం ఉత్పత్తిలో రుసల్ ఏఐ-విజన్ టెక్నాలజీ

విశాలాంధ్ర-విజయవాడ: ప్రపంచంలోని అతిపెద్ద అల్యూమినియం ఉత్పత్తిదారులలో ఒకటైన రుసల్, దాని ఉత్పత్తి ప్రక్రియలలో సామర్థ్యాన్ని పెంచడం మరియు ఉత్పత్తి నాణ్యతను మెరుగుపరచడం వంటి రెండు ముఖ్యమైన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) టెక్నాలజీలను ప్రవేశపెట్టింది. ప్రపంచ కార్యకలాపాలతో రష్యా ప్రధాన కార్యాలయం కలిగిన ఈ కంపెనీ వరుసగా అల్యూమినా ఉత్పత్తి, అల్యూమినియం మెల్ట్ తయారీని మెరుగుపరచడానికి మెషిన్ హియరింగ్, మెషిన్ విజన్ టెక్నాలజీలను అమలు చేసింది. మిల్లు కార్యకలాపాల నుండి వచ్చే శబ్ద కంపనాలను విశ్లేషించడానికి గణిత అల్గారిథమ్‌లను ఉపయోగించే మెషిన్ హియరింగ్ టెక్నాలజీని కంపెనీ అమలు చేసింది, బాక్సైట్ ధాతువు లోడింగ్ ఆప్టిమైజేషన్‌ను అనుమతిస్తుంది, పరికరాల దుస్తులు ధరిస్తుంది. శక్తి వినియోగాన్ని తగ్గిస్తుంది. అసంబద్ధమైన శబ్దాన్ని విస్మరిస్తూ ధ్వని నమూనాలు మరియు మిల్లు లోడింగ్ మధ్య ఖచ్చితమైన సంబంధాన్ని గుర్తించడానికి అల్గోరిథం శిక్షణ పొందింది.

తుఫాన్‌తో అపార నష్టం

విశాలాంధ్ర-ఏ కొండూరు : ముంద తుఫాన్ తో రైతులు అపార నష్టాన్ని ఎదుర్కోవాల్సిన పరిస్థితులు వచ్చాయని ఏ కొండూరు మండలానికి చెందిన పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు మండలంలోని చీమలపాడు కోడూరు పోలిశెట్టిపాడు కృష్ణారావు పాలెం రేపూడి అట్ల ప్రగడ ఏ కొండూరు మాధవరం గ్రామాల్లో వరి పత్తి పంటలు తుఫాను దాటికి నేలకొరిగాయని రైతులు వాపోతున్నారు ఆరుగాలం కష్టించి పండించి పంట చేతికి వచ్చే సమయానికి నీళ్ల పాలు అయిందని రైతులు గగ్గోలు పెడుతున్నారు పత్తి పంట కొంతమేర కాయ దశలో ఉందని కొంతమేర పత్తి తీత తీయాల్సి ఉందని ఆకస్మికంగా వచ్చిన ఈ తుఫానుతో పత్తి కాయలు పత్తి పూర్తిస్థాయిలో కుళ్ళిపోయి చేతికి అంది వచ్చే పరిస్థితి లేదని పత్తి రైతులు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు అలానే వరి పంట కూడా కొంతమేర కోత దశలో ఉండగా మరికొంత పొట్ట దశలో ఉన్నదని తుఫాను దాటికి వచ్చిన ఈదురుగాలులకు పంట పూర్తిగా పడిపోయిందని ధాన్యం కూడా ఆశించినంత దిగుబడి వచ్చే పరిస్థితి లేదని రైతులు కన్నీరు మున్నేరుగా విలపిస్తున్నారు వ్యవసాయ శాఖ లెక్కల ప్రకారం 8 ఎకరాల్లో పత్తి సాగుతూ ఉండగా 8 వేల ఎకరాల్లో వరి పంట సాగుతూ ఉంది అని వ్యవసాయ శాఖ లెక్కల ప్రకారం తెలుస్తుంది అయితే మంగళవారం రాత్రి కురిసిన వర్షానికి పడిపోయిన వరి పత్తి పంటలను వ్యవసాయ శాఖ ఏడిఏ రంగారావు ఆధ్వర్యంలో గ్రామాల పరిధిలో ఉన్న ఆర్‌ఎస్ కే కేంద్రాల్లో ఉన్న సిబ్బంది ప్రతి గ్రామంలో నష్టపోయిన పంట వివరాలను అంచనాలను రూపొందించే విధంగా చర్యలు తీసుకుంటున్నా రని తెలిపారు.



రక్షక భటులే రక్షణ భటులై...

తుఫాన్ తాకిడిలో ప్రజలకు అండగా పోలీసులు

విశాలాంధ్ర-అవనిగడ్డ : మొంథా తుఫాన్ ధాటికి దివిసీమ వణికిపోయిన వేళ, రక్షక భటులుగా ఉన్న పోలీసులు నిజమైన రక్షణ భటులుగా మారి ప్రజలకు అండగా నిలిచారు. ఈదురుగాలులు, కుండపోత వర్షాలు, విరిగిపడిన చెట్లు, రహదారులపై ఏర్పడిన అడ్డంకులు వంటి ఎలాంటి పరిస్థితుల్లోనూ వెనుకడుగు వేయకుండా విధుల్లో నిమగ్నమై ప్రాణాలకు తెగించి సేవలందించారు. తుఫాన్ కారణంగా రెండు రోజులుగా ప్రజలు ఇళ్లలోనే చిక్కుకుపోయిన వేళ, రహదారులపై విరిగిపడిన చెట్లను తొలగిస్తూ, రవాణాకు ఆటంకం లేకుండా చూసేందుకు అవనిగడ్డ సీఐ గాజుల యువకుమార్, ఎస్ఐ కె. శ్రీనివాస్, వారి సిబ్బంది క్షణక్షణం శ్రమించారు. రాత్రి పగలు తేడా లేకుండా తుఫాన్ గాలులు, వర్షం మధ్యలో రహదారులపై కాపలా కాస్తూ, సహాయక చర్యలను సమన్వయం చేశారు. మంగళవారం రాత్రి కురిసిన భారీ వర్షాలు, గాలులు మధ్యలో అవనిగడ్డ – కోడూరు రోడ్డులో, అవనిగడ్డ – నాగాయలంక రోడ్డులో, కొత్తపేట రోడ్డులో విరిగిపడిన చెట్లను జేసీబీల సహాయంతో తొలగించి రవాణా సాఫీగా జరిగేలా పోలీసులు చర్యలు చేపట్టారు.